ANDHRA BHOOMI
SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72245

ఉదయం**

Regd A-309

LARGEST CIRCULATED TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఆంధ్రభూమి చందాదారులు

	పెంటు	కోర్టు	విదేశాలు
	వార్షి	వార్షి	వార్షి
	రు.	రు.	రు.
సంవత్సరానికి	30.60	30.00	38.00
అర సంవత్సరానికి	15.30	16.00	20.00
మూడు నెలలకు	7.65	8.50	10.50
ఒక నెలకు	2.55	—	—

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

111197

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్లాసిఫైడ్ 99 అంకెవరకు కాలం అంకెకి 4.00
కంట్రాక్టు 100 అంకె 12 నెలలకు " 3.00
కంపెనీ, బిందర్లు, కోర్టు నోటీసులు " 6.00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు " 4.00

అడ్వర్టయిజ్‌మెంటు మేనేజర్, ఆంధ్రభూమి, సికింద్రాబాద్ (ఆం.ప్ర.) — వివరాలకు

సంపుటి 5 : సంచిక 273 ★ సికిందరాబాద్ 6-7-1965 మంగళవారం ★ 4 పేజీలు : 7 పైసలు

సబ్సిడీ ధరలకు ఉక్కు, చక్కెర మొదలైన వస్తువుల ఎగుమతి

జూలై 12న కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశం

న్యూఢిల్లీ, జూలై 5 (పి టి ఐ)

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యవర్గం జూలై 12 వ తేదీన సమావేశమై కేంద్ర ఉప్పుందాన్ని గురించి చర్చిస్తుంది.

ఇటీవల విదేశీ పర్యటన విశేషాలను గురించి పార్టీ నాయకుడు శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, సమావేశంలో వివరిస్తారు.

పార్టీ కార్యదర్శి శ్రీ కె. సి. పంత్ నేడు ప్రధానివికలుమకుని కేంద్ర ఉప్పుందం మొదలైన విషయాలను గురించి చర్చించారు.

విదేశ వాణిజ్య లావాదేవీలపై పరిశీలన బృందం

న్యూఢిల్లీ, జూలై 5 (పి టి.ఐ)

విదేశ వాణిజ్యానికి సంబంధించిన వివిధ కంట్రాక్టు లావాదేవీల పద్ధతులను గురించి పరిశీలన జరపడానికిగాను కేంద్ర ప్రభుత్వం ఒక పరిశీలన బృందాన్ని నియమించింది ఈ బృందానికి పంజాబ్ నేషనల్ బ్యాంక్ అధికారి శ్రీ మోహన్‌సింగ్ అధ్యక్షుడు.

కేంద్ర ఉప మంత్రి రామస్వామి ఢిల్లీకి తిరిగి రాక

న్యూఢిల్లీ, జూలై 5 (పిటిఐ)

కేంద్ర వాణిజ్య ఉపమంత్రి శ్రీ ఎస్ వి. రామస్వామి నేడు శ్రీనగర్ నుండి తిరిగి వచ్చారు. జూన్ 21వ తేదీన ఆయన శ్రీనగర్ లో తీవ్రంగా అస్వస్థులై పోయారు. ఆయనకు ఇప్పుడు సంపూర్ణ నయమైనదని వైద్యులు చెప్పారు. ఆరోగ్యంగానే ఉన్నారని డాక్టర్లు చెప్పారు.

కనీస పరిమితికంటె తగ్గిన విదేశమారక ద్రవ్యార్జనకు ప్రధాని సూచన : క్లిష్ట పరిస్థితి పై మంత్రి వర్గం చర్చ

న్యూఢిల్లీ, జూలై 5 (యు ఎన్ ఐ)

కేంద్ర మంత్రివర్గం నేడు విదేశ మారక ద్రవ్య సంబంధమైన క్లిష్ట పరిస్థితినిగురించి చర్చలు జరిపింది.

విదేశమారక ద్రవ్య పరిస్థితి క్లిష్టంగా ఉన్నదని మంత్రివర్గ సమావేశానికి ఆర్థిక మంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి వివరించారు.

కనీస పరిమితి మొత్తమైన 80 కోట్ల రూపాయలకు నా ఇప్పుడు లేదని శ్రీ టి.టి.కె. ప్రకటించారు ప్రపంచ బ్యాంకు నుండి రుణం తీసుకోవడం ద్వారా ఈ క్లిష్ట పరిస్థితినుండి గట్టెక్కవచ్చునని మంత్రి వర్గ సమావేశంలో వివరించారు.

అతే ప్రపంచ బ్యాంకు నిబంధనలు చాలా కఠినంగా ఉన్నాయి.

మంత్రివర్గం విదేశమారక ద్రవ్య పరిస్థితిపై చర్చలు జరపడం ఈ వారంలో ఇది రెండవసారి.

ఉక్కు, చక్కెర, మొదలైన వస్తువులను అవసరమైతే సబ్సిడీ ఇవ్వడం ద్వారానైనా విదేశకొనుగోలుదార్లకు అమ్మాలనీ, ఎగుమతుల విషయంలో ప్రత్యేక కృషి చెయ్యాలనీ ప్రధాని మాచించారు.

ప్రభుత్వ రంగంలోని ఫ్యాక్టరీలు ఈ విదేశమారక ద్రవ్య కొరత సమస్యను పరిష్కరించడానికిగాను సాధ్యమైనంత ఎక్కువగా ఎగుమతులు చెయ్యాలని ప్రధాని సూచించినట్లు తెలుస్తున్నది

చాగ్లాపై దుష్ప్రచారం మానుకోవాలని ముస్లింనాయకుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 5 (యు.ఎన్.ఐ)

అలీగఢ్ యూనివర్సిటీ ఆర్డి నెన్సుకు ఉప వ్యాఖ్యానాలు చేస్తూ విద్యామంత్రి శ్రీ చాగ్లాపై వ్యక్తిగత దుష్ప్రచారం సాగించడానికి సంస్థి చెప్పాలని ఏడు మంది ముస్లిమ్ నాయకులు నేడొక ప్రకటనద్వారా విజ్ఞప్తి చేసారు

ప్రధాని ఆగమన సందర్భంలో నగరంలో బస్సు ఏర్పాట్లు

హైదరాబాద్, జూలై 5

ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి ఈ నెల 8వ తేదీనాడు నగరానికి వస్తున్నందర్భంలో ఆంధ్రప్రదేశ్ రోడ్ రవాణాకార్పొరేషన్ కొన్ని ప్రత్యేక బసు లను ఏర్పాటు చేస్తుంది.

ప్రధాని 8వ తేదీ సాయంత్రం గం 5-30 నిమిషాలకు శాలిగౌరారంలో ప్రాచీన పత్రాల భాండాగారానికి ప్రారంభోత్సవం జరుపుతారు.

పర్యాటక సచివాలయంనుండి రెండు బస్సులు, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుండి రెండు బస్సులు సాయంత్రం గం, 5-15 నిమిషాలకు బయలుదేరుతాయి.

అదనంగా మరో బస్సు ఉస్మానియా విశ్వవిద్యాలయంవద్ద సిద్ధంగా వుండి ప్రయాణికుల రద్దీనిబట్టి పైన పేర్కొనని సమయానికి బయలుదేరుతుంది.

ప్రాగ్ నుండి త్వరలో రైఫిల్స్ దిగుమతి

న్యూఢిల్లీ, జూలై 5 (పి.టి.ఐ)

చెకోస్లోవేకియానుండి 20 వేల రైఫిల్స్‌ను దిగుమతి చేసుకోవాలని ఇండియా సంకల్పించింది.

ఈ రైఫిల్స్ "202" కాలిబర్ ప్రమాణానివి.

వివిధ రాష్ట్రాలలో పారులకు రైఫిల్ ఉపయోగించడంలో శిక్షణఇవ్వడానికిగాను వీటిని తెప్పిస్తున్నారు

త్వరలోనే రైఫిల్స్ మొదటి కిస్తా మన దేశానికి రావచ్చు వీటిలో కొన్నిటిని పశ్చిమ బెంగాల్ హోమ్‌గార్డ్స్‌కు ఇవ్వడం కోసం పంపిస్తారు.

కాంటన్‌లో చైనా క్షిపణి ప్రయోగ కేంద్రాల ఏర్పాటు

హాంకాంగ్, జూలై 5 (ఎ. పి)

కాంటన్ నగరసమీపంలో క్షిపణి ప్రయోగకేంద్రాలను చైనా నిర్మిస్తున్నదనీ, ప్రధాన కార్యాలయాలన్నిటినీ 200 మైళ్ళ దూరానికి మారుస్తున్నదనీ అక్కడినుండి వచ్చిన చైనా ప్రయాణీకులు తెలిపారు.

అమెరికా విమానాలు దాడిజరపగలవని ఆ నగరవాసులు అధికారులూ భయపడుతున్నట్టుకనిపిస్తున్నదని వారు అన్నారు.

కాన్టన్ నగరప్రాంతంలో ఏదో సంచలనం జరుగుతున్నట్టు తమకు తెలిసినదనీ, అయితే క్షిపణి ప్రయోగ కేంద్రాల ఏర్పాటు కార్యాలయాల మార్పుల వార్తలు ధృవీకృతంకాలేదనీ గూఢచారి వర్గాలవారు అన్నారు.

కాన్టన్ నుండి ఈవరకే ముఖ్యమైన అధికారులపైళ్ళను పంపివేసినట్టు మన సరిహద్దులనుండామాంకాంగ్ వచ్చిన ప్రయాణీకులు తెలిపారు

కాన్టన్‌కు 600 మైళ్ళ దూరానగల చుంగ్‌కింగ్‌కు పెక్కు భారీపరిశ్రమలను కూడా తరలిస్తున్నట్లు వారు చెప్పారు. కాన్టన్‌నుండి కొత్తప్రదేశానికి రావలసినదిగా కార్మికులకు తెలిపారు.

క్షిపణి ప్రయోగంలో శిక్షణఇచ్చేనిమిత్తం కాన్టన్ నగర చుట్టుప్రక్కల కంటోన్మెంట్ ప్రాంతాలకు చుంగ్‌షాన్ యూనివర్సిటీలోని సైన్స్‌విద్యార్థులను తరలించారని తెలుస్తున్నది.

చైనాలో భద్రతా ఏర్పాట్లను కూడా కట్టుదిట్టం చేస్తున్నారు.

హాంకాంగ్ నుండి ఎవరికైనా లేఖలు వ్రాస్తే భద్రతాశాఖకు వాటిని సమర్పించాలని ఆదేశించినట్టు ఆ ప్రయాణీకులు తెలిపారు.

కమ్యూనిస్టుపార్టీ సెక్రటేరియట్ నుండి భూపేష్ రాజీనామా

న్యూఢిల్లీ, జూలై 5 (యు. ఎన్. ఐ)

భారత కమ్యూనిస్టుపార్టీ (మిత వాద పక్షం) కార్యదర్శివర్గ సభ్యత్వానికి శ్రీ భూపేష్‌గుప్తా రాజీనామా చేసినట్టు విశ్వసనీయంగా తెలియవచ్చింది పార్టీ కేంద్ర కార్యవర్గ సభ్యత్వానికి కూడా ఆయన రాజీనామా చేయవచ్చని తెలుస్తున్నది

నేడే జరిగిన కార్యదర్శి వర్గ సమావేశానికి ఆయన హాజరుకాలేదు.

కాంగ్రెస్ ప్రభుత్వంనిట్ట పార్టీ అనుసరిస్తున్న వైఖరిపై నాయకత్వానికి తనకూ మధ్యకల విభేదాలను పేర్కొంటూ కార్యదర్శివర్గానికి మెమోరాండం విమర్శించిన అనంతరం ఆయన రాజీనామా చేసినట్టు తెలుస్తున్నది.

రాజీనామాను ఉపసంహరించుకోవలసినదిగా పార్టీ అగ్రనాయకులు కొంతమంది నచ్చచెపుతున్నారనీ, అయితే శ్రీ గుప్తామాత్రం పట్టుదలగానే ఉన్నారనీ తెలుస్తున్నది

పార్టీ కేంద్ర కార్యవర్గ సమావేశం రేపు ప్రారంభం కావలసి ఉన్నది. పార్టీ నియమావళిప్రకారం రాజీనామా నిర్ణయం గైకొనేముందు జాతీయసమితి దీనిని పరిశీలించవ సిఉన్నది.

ప్రధాని నేడే నగరానికి రాక

హైదరాబాద్, జూలై 5

ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి ఉక్కు గనులశాఖ మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రత్యేక విమానంలో రేపు ఉదయం 11 30 గంటలకు ఇక్కడకు వస్తారు

సాయంత్రం 5-30లకు శాలిగౌరారంలోని ప్రాచీనపత్రాల భాండాగారానికి ఆయన ప్రారంభోత్సవం చేస్తారు.

నగరంలో ఉన్నసమయంలో ఆయన రాజ్‌భవన్‌లో బసచేస్తారు రాష్ట్రపతి నిలయంలో డాక్టర్ రాధాకృష్ణన్‌ను కలుసుకుంటారు.

7వ తేదీ ఉదయం 8గంటలకు బయలుదేరి ఆయన నాగపూర్ వెళతారు, బుంధారంమధ్యాహ్నం నాగపూర్ లో ఒక బహిరంగసభలో పాల్గొంటారు తరువాత పూనాలో అశ్వమారికి వెళ్ళి అక్కడ వినోబాభావేను కలుసుకుంటారు బుధవారం రాత్రికి ఆయన తిరిగి న్యూఢిల్లీ చేరుకుంటారు.

ట్రాఫిక్ ఏర్పాట్లు

రేపు సాయంత్రం 6-7 గంటలమధ్య హాత్ ఎం ఎల్ ఎ క్వార్టర్స్ "టి" జంక్షన్ నుండి కాజీమహల్ హోటల్ మీదుగా యూనివర్సిటీకి వెళ్ళే వాహనాలన్నిటిని దారాయణగూడ వై. ఎం. సి. ఎ బరక్‌పురా సర్కిల్ ఆంధ్ర యువతి మండలి మీదుగ మళ్ళించడం జరుగుతుందని పోలీసుకమిషనర్ తెలియచేశారు.

ఆల్జీరియా విప్లవ మండలిలో ముసలం

నూతన ప్రభుత్వ స్థాపనకు యత్నిస్తున్నట్టు కర్నల్ బౌమదీన్ పై ఆరోపణ

ఆల్జీర్స్, జూలై 5 (రాయిటర్)

కర్నల్ హోవారి బౌమదీన్ నూతన ప్రభుత్వాన్ని స్థాపించడానికి యత్నిస్తున్నారని ఆల్జీరియా విప్లవ మండలి నిన్న ఆరోపించినట్టు ఆల్జీరియా ఎ.పి.ఎస్ వార్తాసంస్థ ప్రకటించింది.

కర్నల్ బౌమదీన్ నాయకత్వంలో గత నెల 19వ తేదీ సైనిక తిరుగుబాటు జరిపి, ప్రెసిడెంట్ బెన్ బెల్లాను తొలగించి, ప్రభుత్వాధికారాలన్నీ విప్లవ మండలి హస్తగతం చేసుకున్న విషయం పాఠకులకు విదితమే.

ఆల్జీరియా, జూలై 5 (పి.టి ఐ)

ఆల్జీరియా తృతీయ వార్షిక స్వాతంత్ర్యోత్సవాల సందర్భంలో ప్రభుత్వం జరిపిన వేడుకల పట్ల ప్రజలు కేవలం అనాసక్తభావం ప్రదర్శించారు.

వేలాది మంది ఆల్జీరియను విషణవదనాలతో రెసారెంట్లు హోటళ్ళలో కూర్చొని రోజంతా గడిపి వేసారు.

ప్రభుత్వ భవనాలపైన మాత్రమే జాతీయ పతాకాలు రెపరెపలాడాయి ఇళ్ళమీద, రోడ్లపై నడిచే కార్లమీద ఎక్కడా మచ్చుకుకూడా జాతీయ పతాకాలు కన్పించలేదు.

ఇలాంటి సందర్భాలలో ప్రజలు మామూలుగా బ్రాకాలూడుతూ హర్షాతిరేకాలు ప్రకటించడం ఎక్కడా కానరాలేదు.

స్వాతంత్ర్య సముపార్జన కోసం సాగిన విమోచనోద్యమంలో అసువులు బాసిన 5 లక్షల మంది స్వాతంత్ర్య సమర యోధుల స్మృతి చిహ్నంగా నిర్మించిన సమాధి వద్దకు వెళ్లి కర్నల్ హోవారి బౌమదన్ అక్కడ గౌరవ పురస్సరంగా పుష్పగుచ్చాలు మంచారు.

స్వీయాధికార ప్రాబల్యాల కోసం ప్రాకులాడారని బెన్ బెల్లాను గత పక్షం రోజులక్రితమే ఆరోపించిన బౌమదీన్ తనకు తానే అధ్యక్షునిగా నియమించుకున్నారు

కర్నల్ బౌమదీన్ అధ్యక్ష పదవి చేపట్టారని ఒక వారం రోజుల క్రితమే అధికార ప్రతినిధి ఒకరు ప్రకటించారు.

అయితే పదవి బాధ్యతలను తలదాల్చడానికి ఎవరూ ముందుకు రావాలేకపోవడంవల్ల బౌమదీనే స్వయంగాతనబాధ్యతను స్వీకరించవలసి వచ్చిందని అభిజ్ఞులు అంటున్నారు.

ప్రధాన రాజ్యాంగ సంస్థయైన జాతీయ విమోచన సంఘటన సహకారం లేకుండా సైనిక మండలి పరిపాలనను ఎంతో కొనసాగించడం బౌమదీన్‌కు సాధ్యమయ్యే పనికాదని పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు.

బెన్ బెల్లాను అధ్యక్షస్థానంనుండి పదవిచ్యుతుని చేయడంద్వారా బౌమదీన్ ఈ జాతీయ విమోచన సంఘటన అధికారాన్ని దిక్కరించడమే జరిగింది

జాతీయ విమోచన సంఘటనను పునర్నిర్మించడానికి త్వరలో మహాసభ ఏర్పాటు జరగగలదని స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా చేసిన రేడియో ప్రసంగంలో బౌమదీన్ ప్రకటించారు. అయితే మహాసభ ఎప్పుడు జరిపేదీ తెలుపలేదు.

బెన్ బెల్లా దేశద్రోహానికి తలపడిన నియంత. జూన్ 19వ జరిగిన తిరుగుబాటు అనివార్యమైపోయింది-అని బెన్ బెల్లా ప్రభుత్వంలోని సైనిక ప్రధానాధికారి ప్రకటించారు.

పాలస్తీనామండి దక్షిణాఫ్రికావరకు అన్ని దేశాలతో నూతనప్రభుత్వం స్నేహపూర్వక సంబంధాలతో మనగలదని సామ్రాజ్యవాద ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడగలదని, అరబ్ లీగ్, ఆఫ్రికా సమైక్యతాసంస్థ, ఇతర ఆఫ్రికారాజ్యాలతో సన్నిహిత సహకార విధానమవలంబించగలని ఆయన వివరించారు.

బౌమదీన్ ప్రసంగం పూర్తిగానే అల్జీర్స్ రేడియోలో ఆనప్పుడు అల్జీరియాకు అధ్యక్షుడని ప్రకటించింది. తదితర మంత్రుల పేర్లనుకూడా రేడియో ప్రకటించింది

వాయిదాపడిన ఆసియాఫ్రికా మహాసభ నవంబరులో అల్జీర్స్‌లోనే జరుగగలదనికూడా బౌమదీన్ ప్రకటించారు

బెన్ బెల్లా క్షేమం గురించి ఇథియోపియా హామీ

అడ్డిస్ అబాబా, జూలై 5

అహమ్మద్ బెన్ బెల్లా క్షేమంగురించి అల్జీరియా నూతన ప్రభుత్వం తనకు హామీ ఇచ్చిందని ఇథియోపియా చక్రవర్తి హెయిలీసెలాసీ నిన్న చెప్పాని ఇథియోపియా వార్తాసంస్థ ప్రకటించింది.

బెన్ బెల్లాకు ప్రాణహాని తలపెట్టవద్దని విజ్ఞప్తి చేస్తూ అల్జీరియా నూతన ప్రభుత్వ నాయకులకు తాము లేఖ వ్రాశామనీ బెన్ బెల్లా క్షేమం గురించి హామీ ఇస్తూ కర్నల్ బౌమదీన్, విదేశాంగమంత్రి అబ్దుల్ అజీజ్ బౌతెఫ్లికా జవాబు ఇచ్చారని హెయిలీ సెలాసీ పత్రికా ప్రతినిధుల సమావేశంలో చెప్పారు.

వియత్నాంగ్ ఆకస్మిక దాడిలో సైగాన్ సైన్యాలకు తీవ్ర నష్టాలు

200 మంది మరణించడంగాని, గాయపడడంగాని జరిగినట్టు ప్రకటన

క్వాంగ్ గాయ్ (దక్షిణ వియత్నామ్), జూలై 5 (ఎ. పి)

దక్షిణ వియత్నామ్ మధ్య భాగంలో సముద్రతీరంలో ఉన్న క్వాంగ్ గాయ్ నగరసమీపంలో ముఖ్యమైన చౌకీపై వియత్ కాంగ్ దళాలు నేడు భారీ ఎత్తున జరిపిన దాడిలో మృతులు, గాయపడిన ప్రభుత్వ సైనికుల సంఖ్య 200 ఉన్నట్టు అంచనా.

నాలుగు వైపులనుండి వియత్ కాంగ్ దళాలు చౌకీపై ఉధృతంగా కాల్పులు సాగిస్తున్న ఫలితంగా, సైనికులను తరలించడానికి ఉద్దేశించిన విమానాలు వెంటనే చౌకీవద్దకు దిగడం సాధ్యంకాలేదు. మృతులు, గాయపడిన వారు అక్కడే ఉన్నారు.

పోరాటంలో ఇద్దరు అమెరికన్ సైనికులు మరణించారనీ, మరొకరిని ఖైదీగా పట్టుకున్నారని అక్కడ అమెరికన్ సైనిక వర్గాలవారు తెలియచేసారు

ఈ స్థావరానికి అదనపు దళాలను ప్రభుత్వం తరలించనున్న సమయంలో వియత్ కాంగ్ దళాల దాడి జరిగింది.గత నెల రోజులలో ఇంతఘోరమైన పోరాటం జరగలేదు. ఇరు పక్షాలలో కలసి జననష్టం 500 కు పైగా ఉందని అంచనా.

వియత్ కాంగ్ దళాలు ఈ చౌకీని కొన్నిక్షణాలలో ఆక్రమించుకొన్నట్టు చెబుతున్నారు,

సైనికుల మృతదేహాలను, గాయపడినవారిని తరలించడానికి వేటి ఉపయోగం జాగియా చౌకీవద్దకు వెళ్ళిన కొమ్మిదిమంది అమెరికన్ సైనికారాదులలో బౌకాదళ సార్జెంట్ లూయీ రౌండ్‌ట్రీ కూడా ఉన్నారు శత్రుదళాల కాల్పులు ఉధృతంగా ఉన్నందున, వారు కొన్ని నిముషాలలోగా తిరిగి వచ్చారు

వియత్ కాంగ్ స్థావరాలపై అమెరికా విమాన దాడులు

సైగాన్, జూలై 5

సైగాన్‌కు ఈశాన్యంగా 85 మైళ్ళ దూరంలో వియత్ కాంగ్ స్థావరాలపై అమెరికా సైనిక దళాలకి చెందిన బి-52 బాంబర్ విమానాలు నేటి ఉదయం దాడి జరిపినట్టు అమెరికా సైనిక ప్రతినిధి ఒకరు ప్రకటించారు.

వియత్నామ్‌యుద్ధంలో బి-52 బాంబర్ విమానాలు దాడులు జరపడం ఇది రెండవ పర్యాయం శత్రు సన్నాహాలను విచ్ఛిన్నం చేయడమే ఈ దాడుల ఉద్దేశమని ఆ ప్రతినిధి చెప్పారు. విస్తృత ప్రాంతంపై బాంబుల వర్షం కురిపించడానికి బి-52 బాంబర్ విమానాలు అత్యంత అనుకూలమైనవి

సైగాన్‌కు దక్షిణదిశలో వందమైళ్ళ దూరాన గెరిల్లాలపై నిన్న జరిపిన సైనికచర్యలో 212 మంది గెరిల్లాలు మరణించారనీ, 19 మంది పట్టుబడ్డారనీ సైగాన్‌లోని అమెరికా సైనికప్రతినిధి ఒకరు తెలిపారు. ఈ సంఘర్షణలో ప్రభుత్వ సైనికులు 18 మంది మరణించారని, 88 మంది గాయపడ్డారనీ ఆయన అన్నారు.

సైగాన్ నదీతీర ప్రాంతంలోని వియత్కాంగ్ స్థావరాలపై ఈ నెల 2వ తేదీన అమెరికా బౌకాదళం కాల్పులు జరిపినట్టు ఆయన చెప్పారు సైగాన్‌కు ఉత్తరదిశలో 80 మైళ్ళ దూరాన గైకొన్న చర్యలో 80 మంది గెరిల్లాలు మరణించారు. ఈ సంఘర్షణలో ఇద్దరు మాత్రమే ప్రభుత్వ సైనికులు మరణించారు. మరి ఇద్దరు గాయపడ్డారని ఆ ప్రతినిధి తెలిపారు.

నేతాజీ సుభాష్ వివాహం

విశాఖపట్నం, జూలై 5 రాయిటర్

నేతాజీ సుభాష్‌చంద్రబోస్‌కుమార్తె అనితాబోస్ కూడ అమెరికన్ యూనివర్సిటీఆస్ట్రిచ్ ప్రొఫెసర్ డాక్టర్ మార్టిన్ ఫాఫ్‌తో వేదికపై రోమన్ కేథలిక్ చర్చిలో వివాహం జరిగింది.ఆస్ట్రియాలో భారత రాయబారి శ్రీ పి. ఎన్. హక్సర్ ఈవివాహానికి హాజరైనారు

ప్రాచీన పత్రాల భాండాగారానికి నేడు ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 5

కార్వాన్‌లో 16 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రాచీన పత్రాల భాండాగారానికి ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి రేపు ప్రారంభోత్సవం చేస్తారు.

చారిత్రక,సాంస్కృతికాంగల పత్రాలను, పత్రికలను భద్రపరచడానికి ఆధునిక శాస్త్రీయ పద్ధతులపై యీ భవనాన్నినిర్మించారు ఈ భవనంలో రెండు భాగాలు ఉంటాయి-పరిపాలనావిభాగం,పత్రాలు నిల్వచేసే విభాగం పరిపాలనా విభాగంలో ఒక లైబ్రరి, మ్యూజియమ్ ఫొటోగ్రాఫీ, మైక్రోఫిలిం పరికరాలు సమావేశం జరపడానికి విశాలమైన హాలు ఉంటాయి.

ఈ భవనంలో హైదరాబాద్ స్టేట్ రికార్డులు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ రికార్డులు, ఉర్దూ పర్షియన్ భాషలలో ఉన్న ఆసఫ్ జాహీ, మొగలాయీ కాలం నాటి పత్రాలు యీ భవనంలో భద్రపరుస్తారు.

భాండాగార్ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహిస్తారు. పాంస్కృతికవ్యవహారాల మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు ప్రధానికి స్వాగతం చెబుతారు.

మంగళవారం రాత్రి 9-30 గంటలకు ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం ఆంగ్లములో ఈ కార్యక్రమాన్ని ప్రసారం చేస్తుంది. విజయవాడ కేంద్రం దీనిని రిలే చేస్తుంది.

ఐదునెలల పసిబిడ్డ మంటలకు ఆహుతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 5

పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ అగ్రహారం గ్రామంలో గత నెల 30న సంభవించిన అగ్నిప్రమాదంలో ఐదు నెలల పసిబిడ మంటలకు ఆహుతి అయినదని ఐదు రోజుల తర్వాత ఇక్కడికి అధికారవర్గం అందించిన ఒక చిన్న కార్యపుకొట్టు, ఒక గడ్డివాము పరకు రామ ప్రీతి అయినట్టు వార్త తెలిపింది.

వ్యక్తియొక్క చిన్న స్వరూపములు

తా. 1 నుండి 15 వరకు ధనవంతుడు!
తా. 16 నుండి 30 వరకు ధనహీనుడు!

ఎంత నొప్పవారికైనా అల్లా జరుగగలదు. డబ్బు వాడకమునకు నృతి సంబంధముగా నేర్పరితనము కావలయును. అది మీకు వుంటుందని ఎవరు అనుకోరు. అయితే, మీరు తక్షణము చేయగలిగినదేమిటంటే, ఎల్లప్పుడు మీయందు శ్రద్ధజూపు, నరియైనవారితో మీరు బ్యాంకింగ్ చేయు నారంభించుట. మా ఆర్థిక సలహాదారులతో సంప్రదించండి. ద్రవ్య నిర్వహణలో మీరు నిపుణులుగా నగుటకు వారు సహాయపడగలరు. మీకు, మా గ్రాడుయేట్లను మా ద్రవ్య భాగస్తులుగా భావిస్తాము. గొప్ప, చిన్న అనే విచక్షణ లేకుండా ఎవరైనా మా క్లయంట్ అవవచ్చును. మాతో బ్యాంకింగ్ చేయదమంటే నరియైనవారితో బ్యాంకింగ్ చేయుదమన్నమాట.

సిండికేట్ బ్యాంక్ లిమిటెడ్

హెడ్ ఆఫీసు: మణిపాల్, మైసూర్ స్టేట్

ప్రభుత్వ రంగంలో 6 ఆధునిక బేకరీల నిర్మాణానికి మంజూరు

న్యూఢిల్లీ, జూలై 5 (పి. టి. ఐ)

పశ్చిమ బెంగాల్ గుజరాత్, కేరళ రాష్ట్రాలతో సహా, ఢిల్లీ, బొంబాయి, మద్రాసు నగరాలలోనూ ప్రభుత్వ రంగంలో అత్యంత ఆధునికమైన ఆరు ఆటోమాటిక్ బేకరీలను నెలకొల్పడానికి కేంద్ర ప్రభుత్వం ఉన్నత స్థాయిలో నిర్ణయం గైకొన్నది.

రొట్టె వాడకాన్ని ప్రోత్సహించడానికీ, బియ్యంవాడకాన్ని తగ్గించేటట్టు ప్రయత్నించడానికి ప్రభుత్వం పైన పేర్కొన్న నిర్ణయం గైకొన్నది. ఆటోమాటిక్ బేకరీలను నెలకొల్పడం ద్వారా రొట్టెలను తయారు చేసే పరిశ్రమను ఆధునికం చేయడానికి కృషి చేసినట్టు కాగలదని కూడా కేంద్రం భావిస్తున్నది

కొలంబో ప్రణాళికక్రింద ఆస్ట్రేలియా ప్రభుత్వం ఇచ్చిన సాధన సామగ్రులతో ఇలా బేకరీలను స్థాపిస్తారు. ఆస్ట్రేలియా ప్రభుత్వం ఇందుకుగాను 27 లక్షల రూపాయలు ఖరీదు చేసే యంత్రాలను ఇస్తున్నది.

ఆరు బేకరీలను నెలకొల్పడానికి ఒక కోటి 28 లక్షల రూపాయలు ఖర్చుకాగలదని అంచనా కంపెనీల చట్టం క్రింద ఏర్పాటు చేసే లిమిటెడ్ కంపెనీలు వీటిని నిర్వహిస్తాయి.

ప్రభుత్వరంగంలోని బేకరీలు తయారుచేసే రొట్టె (బ్రెడ్) ఖరీదు పాలుగు వందల గ్రాములు 45 నుండి 60 పైసల వరకు ఉండవచ్చునని అంచనా.

ఆ ఫ్యాక్టరీలు కలిసి యేడాదికి 26 వేల టన్నుల గోధుమ పిండిని వాడుకగలుగుతాయి.

ఉథాంట్‌తో వియత్నాం శాంతిబృందం సమావేశం రద్దు

జెనీవా, జూలై 5 (ఎ ఎఫ్ పి)

వియత్నామ్‌లో శాంతి సాధనకు పర్యవేక్షణ కామన్ వెల్త్ బృందం జెనీవా వెళ్ళి అన్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌తో సమావేశమయే కార్యక్రమాన్ని విరమించ నున్నట్టు ప్రధాన కార్యదర్శి ప్రతినిధి ఒకరు నేడు ఇక్కడ తెలిపారు.

ఇటీవలి పరిణామాలదృష్ట్యా పర్యటనవిరమణకు నిర్ణయించినట్టు ఉథాంట్‌కు బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్ గత రాత్రి తెలిపారని ఆ ప్రతినిధి అన్నారు.

ఈ సమావేశం ఎల్లుండి ఇక్కడ జరగవలసి ఉన్నది.

ఆశయాలను బట్టి సాధ్య ప్రణాళిక సవరణ

విద్యా కమిషన్‌కు శ్రీ వి పి రాఘవాచారి సూచన

హైదరాబాద్, జూలై 5

విద్యా ఆశయాలను స్పష్టపరచాలనీ, వాటికి అనుగుణంగాఉండేట్టుఅన్నిస్థాయిలో సూపర్వైజ్ ప్రణాళిక సవరించాలనిలెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడుశ్రీ వి. పి. రాఘవాచారి ఇటీవల విద్యా కమిషన్‌కు ఇక్కడ సూచించారు.

కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గ సమావేశం

న్యూఢిల్లీ, జూలై 5 (పి టి ఐ)

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యవర్గం జూలై 12 వ తేదీన సమావేశమై కేంద్ర ఉప్పుందాన్ని గురించి చర్చిస్తుంది.

ఇటీవల విదేశీ పర్యటన విశేషాలను గురించి పార్టీ నాయకుడు శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, సమావేశంలో వివరిస్తారు.

పార్టీ కార్యదర్శి శ్రీ కె. సి. పంత్ నేడు ప్రధానివికలుమకుని కేంద్ర ఉప్పుందం మొదలైన విషయాలను గురించి చర్చించారు.

పంచాంగం

మంగళవారం జూలై 6

స్వస్తిశ్రీ శాలివాహన విశ్వావసు నామ సంవత్సర ఆషాఢ శుక్ల అష్టమి మధ్యాహ్నం గం॥12-48 నిలవరకు. తదుపరి నవమి పూర్తి ఉదయం గం॥ 6-47నిల వరకు. తదుపరి చిత్త: వర్జ్యం. మధ్యాహ్నం గం॥8-08నిల నుండి గం॥4.42 నిల వరకు.

ఉదయం ఆర్థిక వ్యాపార సంబంధ విషయములకు, విలువైన వస్తువులు కొనుగోలు చేయుటకు. సౌక్యులైనకు వ్యాపార ఆర్థిక సంబంధవిషయములకు. సంగీత నాటక, చలనచిత్రరంగసంబంధ విషయములకు శుభము

వ్యాపారరంగం:- వెండి గారము, వెండి, నూనెలు, నూనెగింజలు. ఫరతగుకు. ప్రతి జనవరి నెల ఫర యరాతనమగా నుండును స్టాకులు, షేర్లు ధర హెచ్చును.

ఆంధ్రభూమి

మంగళవారం, 6 జూలై 65

ముఖ్యమంత్రి దృష్టికి కొన్ని సమస్యలు-(6)

ఐదవ ఉక్కు కర్మాగార స్థాపనకు విశాఖపట్నం ఉత్తమ స్థలమని ఆ గ్లో - అమెరికన్ నిపుణుల బృందం సూచించడంతో ముఖ్యమంత్రిహర్షాన్ని వెలిబుచ్చారు; ప్రతిపక్ష నాయకులందరూ సంతృప్తి చెందారు. రాజకీయచైతన్యం, ఆసక్తి ఉన్న వారందరూ రాష్ట్రానికి గొప్ప ఉపకారం జరుగనున్నట్టు సంతోషిస్తున్నారు ఇందులో అసహజమేమీ లేదు అందరూ హర్షించవలసిందే. ఈ విషయంలో ముఖ్యమంత్రి చేసిన ప్రత్యేక కృషి తప్పకుండా అభినందనీయమైనది. రాజమండ్రి రైలు-రోడు వంతెనకు కేంద్రం ఆమోదాన్ని సాధించడం కూడా ముఖ్యమంత్రి విజయమేనని అంగీకరించాలి

నేడు నగరానికి ప్రధాని శాస్త్రి, శ్రీ సంజీవరెడ్డి, ఉభయులూ రానున్నారు శ్రీ రెడ్డిగారు కేంద్రంలో ఉక్కు గనుల శాఖల మంత్రి. విశాఖ నిర్ణయం వెలువడిన యీ సంతోష సమయంలో ప్రజలు ఆయనకు యితోధికమైన స్వాగతమిస్తారు ఇంత సాధించిన తర్వాత చివరి తుణంలో ఎట్టి అడ్డంకులూ తలయెత్తకండా, విశాఖలో స్థాపనను ధృవీకరిస్తూ కేంద్ర నిర్ణయం సైతం త్వరలో వెలువడితే యిక్కడందరికీ ఆహ్లాదకరంగా ఉంటుంది.

ఐతే-ఒక చిన్న జ్ఞాపిక. భావోద్వేగానికి ఏక్షణానికా క్షణం వీలైతే పరవళంతో జీవించడానికి ఆంధ్రజాతి పెట్టినది పేరు. ఇల్లలుకగానే పండుగజరిగిపోయినట్లే భావిస్తాము. రైలు-రోడ్డు వంతెన సదుపాయ ఫలం. ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన ఫలం, అనుభవించడానికి చాలా కాలం పడుతుంది. ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం వల్ల కొంత మేలు జరుగుతుంది. వేల కొద్దీ కార్మికులకూ, వందల కొద్దీ "తెల్లచొక్కాల "విద్యావంతులకూ ఉద్యోగాలు దొరకవచ్చు; ఆ మేరకు లాభమే; కాని సూక్ష్మంగా, ఉద్రేకాలకు లోనుకాకండా విషయాన్ని అర్థం చేసుకుంటే కొన్ని సత్యాలను గ్రహించవచ్చు. ఆ ఫ్యాక్టరీ వల్ల రాష్ట్రాదాయంలో గొప్పగా పెరుగుదల రానేరదు. తలసరి ఆదాయంగాని, జీవన ప్రమాణంగాని ఏమంత పెరగవు. కొంత సహాయకారిగా ఉన్నా మొత్తం మీద అదొక ప్రతిష్ఠ చిహ్నం. అంతేగాని రాష్ట్ర ఆర్థిక స్థితిని మార్చివేసే శక్తి దానికి ఉండబోదు

వీరోర్, పంజాబ్ రాష్ట్రాల అభివృద్ధి, ఆర్థిక స్థితి

దృష్టాంతాలుగా యీ సందర్భంలో మనకు ఉపకరిస్తాయి. పంజాబ్‌లో భారీ పరిశ్రమ ఏదీ లేదు. చిన్నవీ, మధ్యరకం పరిశ్రమలు మాత్రమే ఉన్నాయి. బీహార్ లో ఉన్నన్ని భారీ పరిశ్రమలు యింకెక్కడా లేవు. ఐనా సరే, తలసరి ఆదాయంలో పంజాబ్‌ది అగ్రతాంబూలం బీహార్ ది యించుమించు అట్టడుగు తాంబూలం. ఈ సత్యాన్నే లోగడ శ్రీ సంజీవ రెడ్డి పదేపదే చెప్పుతూండే వారు. ప్రముఖంగా మనది వ్యవసాయ రాష్ట్రం. అన్ని రకాల వాణిజ్య పంటలూ యించుమించు మన కున్నాయి వాటిని వినియోగించుకునే చిన్న, మధ్యరకం పరిశ్రమలు బహుళంగా స్థాపిస్తే తప్ప మన రాష్ట్రాదాయం, తలసరి ఆదాయం పెరగవు.

ప్రస్తుతానికి వద్దాము. విశాఖ నిర్ణయం అటుంచి, వర్తమానంలో మన సమస్యలు, తక్షణ పరిష్కారాన్ని కోరుతున్నవి-, బహుళంగా ఉన్నాయి. భవిష్యత్తునుచూపించి వర్తమానాన్ని మరపింపచేయడం పాలకవర్గ నాయకుల పద్ధతి. ఇప్పుడు మనకు కావలసింది తక్షణ సమస్యల పరిష్కారానికై కృషి చేయడం ఆ సంగతి ముఖ్యమంత్రి కూడా అంగీకరిస్తారు. అంగీకరించాలి. కడచిన ఐదు సంపాదకీయాలలోనూ ముఖ్యమైన యీతిబాధలను చర్చించాము. అవి యించా ఎన్నో ఉన్నాయి.

నేడు నగరంలో ప్రధాని శాస్త్రి, కేంద్ర మంత్రి శ్రీ సంజీవరెడ్డి ఉంటారు. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి గారు మంత్రివర్గ విస్తరణ సమస్యను వారితో చర్చించి సంప్రదింపులు జరుపుతారనే అనుకోవాలి. ఆ విషయం తలయెత్తకండా ఉండడం అసంభవం. శ్రీ సంజీవ రెడ్డి కూడా తీవ్రంగా ఆలోచిస్తూండాలి. 1967 ఎన్నికలు సమీపిస్తున్నాయి. వచ్చే పద్దెనిమిదిమాసాలలోనూ పార్టీని సంఘటితంగా ఉంచడమే కాక అన్ని ముఖాలనూ సంతృప్తిపరచి తనను అనుసరించేటట్లు చేసుకోవలసిన ఆవశ్యకత ముఖ్యమంత్రికి ఉంది. అటు అర్గనైజేషన్ లో ఎవరిని ఉంచాలి? ఇటు ప్రభుత్వంలో ఎవరుండాలి?- అనే అంశాలపై యిప్పటి నుండే పరిశీలన జరిపి సాధకబాధకాలను ఆలోచించి స్థూలంగా కొన్ని పథకాలను అనుకోవడం బ్రహ్మానందరెడ్డి, సంజీవరెడ్డి గార్లకు తప్పనిసరి.

పార్టీ అవసరాలెలా ఉన్నా రాష్ట్ర అవసరాలనుబట్టి, సమస్యలను బట్టి ఉన్నతంగా ఆలోచించి వాటి పరిష్కారానికి అవసరమైన మార్గాలను చేపట్టడం, అందుకవసరమైన సహచరులను చేకూర్చుకోవడం ముఖ్యమంత్రి కర్తవ్యం. ఈ రెండు అవసరాలకూ పొత్తుకుదరదు

జోగ్‌సుంగ్ విద్యుత్ సరఫరా లైనుకు ప్రారంభోత్సవం

మార్గావా, జూలై 5 (పిటిఐ) గోవా నుండి 500 కిలోవాట్ల విద్యుత్ సరఫరా లైనుకు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప నిన్న ప్రారంభోత్సవం చేశారు.

భాషావాదంలోకి సంస్కృతాభిమానుల ప్రవేశం

'ఉద్ధరందరిదీ ఒకదారైతే ఉలిపిరికట్టెదా" దారట. ఈవాడు మన చుట్టూ అనేకానేక చిల్లర సమస్యలు తిరా పరిష్కారానికి పూనుకొంటే అది కొరకలదాని కొయ్యయి కూర్చొంటుందిదే! కీ మార్గాంతరంలేక- 'ఆంధ్రభూమి' సంపాదకీయాల్లో బ్రాసినట్లు - వాటిని తడిపిపెట్టి మాసికలువేసి కాలక్షేపం చెయ్యటమే! ఈ మధ్య గండకత్తెరై కూర్చొని భూకంపాలేపిన అలాంటి చిల్లర సమస్య జాతీయ భాషా సమస్య.

ఇది సెహస్రాగారి వాయాంలో వేరేకి త్తితే చాంతో అప్పుడు కుప్పీలుపట్టుకుంటా కాత్కాలికంగా మట్టి పూత పూసివుంచారు సెహస్రా గారు. వేరే అత్యవసర సమస్యలకు ప్రాధాన్యమిచ్చారు సమస్య పక్కీతలయెత్తింది

ఎంతో మెజారిటీ అథారిటీ సంపాదించుకున్న హిందీయే గొడవలుతరించలేక కాత్కాలికంగా మళ్ళీకునుకులోకి పడిపోయింది కిల్లోలం లేదేసిన హిందీ భాషేతరులు యిదే అదనుగా తమ తమ భాషలు జాతీయభావగా గొప్పదని నిరూపిస్తున్నారు.

జాతీయం తమిళ్‌పాష" అంటాడు తమిళసోదరుడు.

"తెలుగు యిటాలియన్ ఆఫ్ ది ఈస్ట్"

"తెలుగు తేనెలొలుకు" లాంటి ఉపమాలా మనవి ఇ మరాఠీ, గుజరాతీ, బెంగాలీ అరువులు చెప్పనక్కర్లేదు ఎవరి జాతీయ ప్రాంతీయభాషల ఆర్భాటాల్లోపు డగా "నలుగురిలో నాదీ ఒకప్పగ" తన్నట్టు సంస్కృతభాషా వాదులదీ ఓ చెయ్యి తప్పులేదు.

విదగు నెవ్వరు చెప్పిన .....

ఎవరంకుకావాళ్లు కారణాలు చూపుతారు. నిదర్శనాలు చాటుతారు మన ప్రముఖ దినపత్రికలు వాటిని వెలువరిస్తాయి సామాన్యుడికి కావాల్సినంత కాలక్షేపం. కానీ ఆచరణరీత్యా అవి ఎంతవరకూ ఉపయోగం అనేదే అయోమయం.

ఎవరిలోకం వాళ్ళది. ఎవరివాదన వాళ్ళది. వాళ్ళకి యితరలోకం యితర అతిముఖ్య సమస్యలూ, ఏమీ కాబట్టక ఓవైపు విస్తరి క్రింకికి నీళ్ళొస్తున్నాయి. నిస్సహాయంగా పడినరోగికి కాళ్ళొకవైపు వ్రేళ్లొకవైపు రాబందులు పీక్కుతింటున్నాయి 'తమతమ నెలవులు తప్పి' చుట్టూవున్న దేశాలు మనుమలు శత్రువులై కాబుకు తింటున్నారు. నమ్ముకొన్న అగ్రరాజ్యాలవారు శుష్క ప్రియాలు పలుకుతున్నాయి అవతలి వాళ్ళ అరువులు ఆర్భాటాలు నిజమే నమకొని వాళ్ళవైపే వంతపాడుతున్నాయి. వ్యూహాలు సాగుతూనే ఉన్నాయి. ప్రదాశీలు జమగుతూనే ఉన్నాయి జనం పెరుగుతూనేవున్నారు నిరోధాలకు "స్వామికార్యస్వకార్యం"గా వెళ్ళి సంతకాలమీద సంతకాలతో అప్పులు తెచ్చేవాళ్ళు తెస్తూనే వున్నారు. దేశంలోనిండా ప్రాజెక్టులు ఒకదానిమీద ఒకటి రైలుమార్గాలు వంతెనలు, యంత్రాగారాలు కర్(ఖ)ర్మాగారాలు విద్యాలయాలు "అభివృద్ధి పథకాలు" ఎన్నో అవతరిస్తూనే వున్నాయి. ఏ పని చేయాలన్నా కావాల్సినన్నినదుపాయాలు ఏవస్తువు కావాలన్నా కారు చౌక. బిడ్డలు లేనివాళ్ళు యజ్ఞాలుచేస్తున్నారు, పొద్దు మొర్రో ఈ పాడు సంతానం అనుకొన్న వాళ్ళకు (అపరేషన్ చేసుకొన్నా) పుడుతూనే వున్నారు. జనం మిడతల దండులాగా పెరుగుతూనే వున్నారు. వేటి దారిబాటని. ఎవరికి వారు సర్వజ్ఞులు ఎవరువట్టిన కుందేటికి వాళ్ళకి మూడే కాళ్లు. పోగా మొదటి మాట కొచ్చేద్దాం!

"రాజుగారి రాచవుండుకు వాదీ ఒకుప్పికట్టు" అంటున్న సంస్కృతం వాళ్ళ ఫీట్ కూడా కావేపు గమనిద్దాం! ఈ మధ్య పుంఖాను పుంఖంగా సంస్కృతం పెద్దలఆర్భాటాలు వినిపిస్తున్నాయి ఇటీవల ప్రముఖ దిన పత్రికలో ఒకరు ఈ విధంగా అన్నారు: "బ్రిటనకు ఇంగ్లీషు భాష ఎలాగో రష్యాకు, జపానుకు ఆయా భాషలు ఎట్లానో అ-టు-ఆ-నే "భారత దేశమునకు సంస్కృతము జాతీయ భాష"ట అంతేకాదు" అధికారభాషగా యుండుటకు చాలా యోగ్యతలు ఉన్న"వట సంతోషం ఆయా దేశాల కంటే మన హిందూ దేశం ప్రాచీనమైనది. మన పూర్వ పురుషుల గ్రంథాలు అన్ని సంస్కృత మయమే.

ఈ భూగోళం మీద ముస్లిములు క్రిస్టియన్లు తదితరాదులు పుట్టక పూర్వమే హిందూసంస్కృతి వున్నదన్నది చారిత్రక సత్యం. మన సమ్ముఖం ప్రకారం సురయక్ష గంధర్వ కిన్నెర కింపురుషులుమాట్లాడేభాషసంస్కృతం

కాని ఏమిటిప్రయోజనం? ఇన్నియుగాల సంస్కృతభాష యీదేశ సంస్కృతి ప్రపంచంలో ఎన్ని దేశాలకు వ్యాపించగల్గింది? ఎందరు అనుసరించారు?

"చచ్చిన వాడికి చారదేసి కళ్ళు" అన్నట్టు గతం ఎంత స్మరించి లాభం లేదు. సంస్కృతభాష అధికారభాషగా గల 'ఇతర్జన' ఎక్కడ నుండి కొనితేవాలి? మనగతమంతా అంతఃకలహాలు పరస్పరా రోహణోద్యోగంలోనే గడిచిపోయింది చారిత్రకంగా. సముద్రాలు దాటి అవతలి దేశాలకు ఎంతమంది వెళ్ళగలిగారు? ప్రపంచంలో కొత్తవింతలు విజ్ఞాన పరిశోధనలు ఎన్ని జరిగాయి? నిరంతర శక్తితో రాజులు మీదికి జైత్రాలు వదలటం తప్ప పిటిన్నిటి విజయం సాధించింది కాలక్షేపం "మ్లేచ్ఛ" భాషయిన ఇంగ్లీషు ప్రపంచ భాష కాగల్గింది. కేవలం భౌగోళికతత్వమే అయితే చాని పరిధి తన చుట్టూ మాత్రమే అయితే కలహాలు ఘర్షణలు రక్త పాతాలూ పరాయి వారిలో తనివినిపాదు. పూర్వం పైబులు ఇంగ్లీషులోనికి అనువదించినందుకెక్కడారంగాచపేం కారు. ఆ మనుషుల్ని గొప్పఅపరాధులుగా యెంచి. మరిప్పుడు అదే లాటిన్ భాష ఎంతవైశాల్యం ఆక్రమించింది ప్రపంచంలో, కాబట్టి ఈ మాటలు యిప్పుడు ప్రస్తుతించేది. ఎందుకంటే ఏ భాష ఏ సంస్కృతి అయినా వాటి సాంఘిక ప్రయోజనాలనుబట్టేనని చెప్పటానికి, మాన్యుడికి ఉపయోగంతోపాటు వాటికి ఆకర్షణ. కొత్తదనం కలిమి బలిమి అనగరం. అప్పుడేలోకంలో ఏ వస్తువయినా చోటు చేసుకొంగలుగుతుంది. ఇంగ్లీషు భాష అలాగే చోటుచేసుకోగల్గింది

ఏనదేశంలో కళాకారులు లేరా? శిల్పులులేరా? శాస్త్రకారులు లేరా? ఇతర ప్రపంచంకంటే గొప్పవారే ఉండే వారు ఉన్నారు. కానీ పేదవాళ్లు పరికి వాళ్లు పాపం!

పైన చెప్పిన దినపత్రికలో ఆశ్చర్యకర్త అంటారుకదా-

"మొగలాయీ చక్రవర్తులు ఆరువందల సంవత్సరములు రాజ్యమేలినమా బ్రిటీషువారు రెండువందల ఏండ్లు. పాలించినమా వారి భాషను వారి జాగరికతను మనపై రుద్దినమా (చాలా సార్లు కాపీరైటు మాట) మన సంస్కృతి

సురాట్

భాషను సంస్కృతిని నశింపచేయలేక పోయిరి

"దీని కారణము మన ఋషులు మన సంస్కృతమునికుమా, మన సంస్కృతినీ వేసిన గట్టి పునాదులు"

మన రాజకీయనాయకుల ఉపదేశాలతోపాటు యిలాంటి శుష్కోపన్యాసాలుకూడా ఈ మధ్య దినపత్రికల్లో విరివిగా పడుతున్నాయి. ఆ పత్రికల వాళ్ళయినా యిందులో ఏముందో యైనా చూడరు. యథాతథంగా మనం చదివే భాగ్యం కలుగజేస్తారు.

కాకపోతే మొగలాయీలుమనదేశాన్ని ఆరువందలయేళ్లు పాలించారా? (లేక ఏ సంస్కృత పుస్తకంలో వో అలా వ్రాశారా) 1526-1707....గట్టిగా రెండుశతాబ్దాలు లేదు. మరి అవునాది వేసిన ఋషులు ఒక్కటంటేఒక్క మానవ ప్రయోజనకరమైన వస్తువు కనిపెట్టారా (ముక్తిమార్గం తప్ప)

మరి మనుధర్మంప్రకారం సంస్కృతం మ్లేచ్ఛులు వాడదగిన భాషకాదు, అది కేవలం సంపన్నులకు, రాజులకుమాత్రమే పరిమితమైంది తప్పుడు సంస్కృతం రేపు ఎవడైనా మాట్లాడితా బ్రాహ్మణా కనిపమార్గిట్టుటా, దిగ్గజాలూ విరుచుకపడతాయి. పత్రికలనిండా కావల్సినన్ని విమర్శలు (సంస్కృతంలోనే) మరి హరిజనులు షెడ్యూల్డులకులాలు. జాతులు సంస్కృతం ఉచ్చరిస్తే దేవతలకి కోపం వస్తుందేమో! మరి ఎవడో బ్రాహ్మణుడు రిపోర్టుచేసే వరకి రివ్వునవెళ్ళి (సంస్కృతంలో) తపస్సు చేస్తున్న శూద్రుణ్ణి ఖూనీ చెయ్యలేదా శ్రీ రామచంద్రుల వారు? అన్నీ కాదంటే. యిప్పుడు అర్జంటుగా సంస్కృతం అధికార భాషకావాలి. అందుకు ఈ కారణాలు వినండి. వింటే మీరే వొప్పుకు తీరతారు

పదరు వ్యాసకర్త అంటారుకదా —

ఇంగ్లీషుభాష నూటికి యిద్దరికే తెలుసు. ఆ-వ-గా-యింగ్లీషు నూటికి 48 మందికి వాదవ్వమాట. యిట్టి యింగ్లీషు భాషను అధికార భాషగా అంగీకరించు"చున్నారట! ఆహా! ఎంత చక్కని దృష్టాంతము? పైగా—

"కాళిదాసు, భాసుడు మున్న గు సంస్కృత కవులు సంస్కృతములో నాటకములను బ్రాసి ప్రదర్శించి ప్రజల మెప్పును బడసినారు.

"మన దేశములో అనర్గళముగా సంస్కృతమును ప్రసంగించగల్గిన వారు పలువురున్నారు. (యిద్దరి పేర్లిచ్చి కీళ్లలని) నేటికినీ తక్షిణం. ప్యాములవారు-విశ్వన్న-జ మ.శాకర్మ మున్నగు పండితులెందరో సంస్కృతములో మాట్లాడగలుగుచున్నారు.

కాశ్మీ.మా దార్యులవారి ఇంటిలో అందరూ సంస్కృతము మాట్లాడుట (ఈ వ్యాసకర్తకు) తెలుసునట. నంతో సమే వొప్పుకొందాం.

వీళ్ళందరు పండితులు కల్పినా 45 కోట్ల జనాభాలో ఎన్నో సహస్రాంశం ఇంగ్లీషు మాట్లాడేవారు నూటికి రెండు వంతులు" అని నిరూపించదల్చుకొన్న వారు మరి గణాంకదృష్ట్యా సంస్కృతం వాళ్ళమకూడా జేరిలు వెయ్యాలికదా? "హనుమంతుడు సీతాన్వేషణకై లంకకు వెళ్ళినప్పుడు సీతతో సంస్కృతములోనే మాట్లాడుకొనేవట,

మనమూ చెప్పవచ్చు. హిరణ్యకశ్యపుడు నరసింహస్వామి సంస్కృతంలోనే తగవులాడుకోలేదేమో! అలాగే రంభాచాణుడు! ఒకటేమిటి, ఎనిమిదివందల పేజీల గ్రంథాన్ని యిలాంటి వుదాహరణంతో నిపెయ్యవచ్చు ఖర్చులు భరించి పాకే వాడేవుంటే? పైగా ఉత్తర రామచరితవారి మనవర్థులు పోవలెనంటే సంస్కృతము అధికార భాషగా అంగీకరించుట ఒకటేమార్గ"మని తేల్చినారు

ఇంకేం మనకు లోటేమున్నది? సంస్కృతం అధికారభాషే అవుతే మళ్ళీ రామరాజ్యం అవతరిస్తుంది. వర్ణాశ్రమధర్మాలు, ఋషులు, యజ్ఞాలు, రాజులు విశ్వామార్కులు చంచమార్కులు మనకళ్ళ ముందు మెదల్తారు, రైళ్ళు బస్సులు వగైరా (వూర్కే డిసెల్ ఖర్చు) పడగొట్టేసి ఎడగొట్టేసి ఎంచక్కా ఎడ్ల బండ్లను తెచ్చుకొందాం. తుపాకులు బాంబులు వొదిలేసి మంత్రశక్తితో సంధించే బాణాలవస్తాయి. అప్పుడుపైబా వాదినీ, పాకిస్తాన్ వాదినీ నిముషాలమీద ధర్మయుద్ధంచేసి పడగొట్టవచ్చు. గాంధి టోపీలుపోయి మళ్ళీ కిరీటాలు పాగాలు వస్తాయి. ఎక్కడచూసినా వేదరుఘోషలు పర్ణశాలలు రోడ్లు బోర్డులు, న్యూస్ పేపర్లు ఒకరినొకరు అభిలషించేమాటలు, ప్రియురాలికి సంభాషణ. సినిమాలో యేడుపుపాటలూ రాజకీయవాయకులు, నినాదాలూ అన్నీ సంస్కృతమే!

ఒకకోటి రూపాయలు స్వర్ణకారుల వ్యక్తిగత రుణాలకు కేటాయించాలి

స్వర్ణకార సమ్మేళనం అభ్యర్థన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ జూలై 5

ఆంధ్రప్రదేశ్ స్వర్ణకారుల తృతీయ సమావేశం మొదటి రోజుసభ నిన్న బియ్యంపల్లి యజమానుల సంఘం హాలులో, రాష్ట్ర సమాధ్యక్షుడు శ్రీ అప్పుగోలప్పారావు అధ్యక్షతన ప్రారంభమైంది.

వివిధ జిల్లాలనుండి వచ్చిన దాదాపు 2000మంది ప్రతినిధులు ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు.

ప్రారంభంలో శ్రీ అప్పారావు ఉపన్యసిస్తూ స్వర్ణకారులు యావత్మంది ఐకమత్యంతో సమఘటితంగా వుండి సంఘాన్ని పటిష్టంచేసి తమ కోరికలను సమైక్యతతో వ్యక్తీకరించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వం ఏర్పాటుచేసిన పొదుపుకార్యాలు చాలవని ఈసమావేశంలో వ్యక్తీకరించారు. ఒక్కొక్కరికి 8000రూపాయలు వంతున వ్యక్తిగత రుణాలక్రింద ఒకకోటి రూపాయలు కేటాయించాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు వ్యక్తిగత రుణాలక్రింద ప్రతి జిల్లాకు 3లక్షల రూపాయలు. పారిశ్రామిక సహకార సంస్థలకు 40 లక్షలు రూపాయలు కేటాయించాలని కోరారు

సాంకేతిక, సాంకేతికేతర కళాశాలలో చదివే విద్యార్థులకు జీతాలు, ప్రత్యేక రుసుములు మినహాయించాలని ప్రతినిధుల సమావేశంలో అభ్యర్థించారు

రాష్ట్ర స్వర్ణకారుల సమ్మేళన సంజనరల్ కార్యదర్శి శ్రీ గోవిందాచారి స్వర్ణకారులు ఎదుర్కొంటున్న కష్టాలు వివరించారు.

ఈ సమ్మేళనం వేడుకూడా జరుగుతుంది ప్రతినిధులు నూతన కార్యవర్గం సభ్యులను ఎన్నుకొంటారు.

పెరూలో అత్యవసర పరిస్థితి ప్రకటన

లిమా, పెరూ, జూలై 5 (ఎ.పి)

పెరూలో 30 రోజుల పాటు రాజ్యాంగ హక్కులను రద్దుచేస్తూ పెరూ ప్రభుత్వం నిన్న రాత్రి ఉత్తర్వు జారీచేసినది.

దేశంలో వలుచోట్ల జరిగిన కల్లోలాల దృష్ట్యా ప్రభుత్వం ఈ చర్యతీసుకోవలసి వచ్చినదని, ఈ ఉత్తర్వులో పేర్కొన్నారు.

కల్లోలాలకు సంబంధించిన వివరాలేవీ ఈ ఉత్తర్వులో పేర్కొనలేదు.

పెరూ మంత్రి మిగ్యెల్ రొటాల్ నిన్న ఒక పత్రికలో ప్రసంగిస్తూ రష్యా, చైనా, క్యూబాలు కుమ్మక్కై పెరూలో పర్వత ప్రాంతాల ప్రజలలో అలజడి రేకెత్తిస్తున్నారని ఆరోపించారు

అతివాద వర్గాలు ఈ ప్రాంతంలో విద్రోహచర్యలు కొనసాగిస్తున్నారనీ, వారు ఇటీవల పడుగురు పోలీసులను చంపివేశారనీ మరో, తొమ్మిది మంది పోలీసులను తీవ్రంగా గాయపరచారనీ ఆయన అన్నారు.

రష్యా, చైనా, క్యూబాలు ఈ విద్రోహ చర్యలను సమర్థిస్తూ రేడియో ద్వారా చేస్తున్నారనీ ఆయన ఆరోపించారు.

ఓనవాణి

నిజాంసాగర్ ప్రాజెక్టు 'లోకలైజేషన్' పథకం

అయ్యా!

నిజాంసాగర్ ప్రాజెక్టుకింద 'లోకలైజేషన్' పథకంబాలా అవసరతగా జరుగుతూంది. దీనివలన రైతుల స్వాతంత్ర్యం హరించిపోతూంది. రెవెన్యూ అధికారులు ఎక్కడ ఏదేనట్టుగ్రామయ వలయనోసిశాసించువారు అనుచున్నారు. మన ప్రభుత్వం అభివృద్ధివల్ల నిజాంసాగరు ప్రాజెక్టు పూడిపోయేపరిస్థితి పర్యవసించుచున్నది. అందువల్ల యేయే పొలాల్లో చెరుకుపండించాలో అధికారులు నిర్ణయిస్తారు. కాని ఆనిర్ణయాలు ఒక్క పద్ధతిప్రకారం జరిగేటట్టులేదు. 20 సంవత్సరాలనుండి చెరుకుపండిస్తున్న కొన్ని పొలాలకు అనుమతియివ్వలేదు. మరికొన్ని కొత్తపొలాలకు అనుమతియిచ్చారు. ఇంతవరకు మెట్టభూములు గావున్న వాటిమీద్రాకి పరిపండించవలసినదిగా నోటీసులు పంపించారు. ఇదివరకు సాగుఅవుతున్న పొలాలకే నీరు అందక పైలోకలైజేషన్ అనేదిపెట్టి కొత్తగా సాగుచేసే పొలాలకు నీరు ఎక్కడనుండి తెచ్చి అందిస్తారో తెలియకున్నది.

ఈ చర్యలవల్ల రైతులు చాలా నిరుత్సాహంచెందుచున్నారు. చెరుకు పండించడానికి అనుమతిఇవ్వడంలోలోపాయి వారి వ్యవహారాలు జరుగుతున్నట్టుచెప్పుకుంటున్నారు. నిజాంసాగరు ప్రతిశాలను కడి, ఎడమలుగా విభజించి ఒక్కొక్కవైపు 8 సంవత్సరములవరకు చెరుకుపంటకు అనుమతి యివ్వాలి అదికంఖ్యాకరైతులు ఈ పద్ధతికి అనుకూలంగావున్నారు. పై పద్ధతివలన 8 సంవత్సరములు చెరుకు, 8 సంవత్సరములు వరిపైరు చేయడంవల్ల అధిక ఆహారోత్పత్తి జరుగుతుంది. ఎల్లప్పుడు భూమిలో ఒకేపంటపేయటం మంచిది కాదని అందరికీ తెలిసినదే ఇంతవరకు నీటి పంపులద్వారా చెరుకుపండిస్తున్న రైతులకు అదే భూమిలో వరిపంట వేయవలసినదిగా ఆర్డర్లు జారీచేసినారనీ దానివల్ల చెరుకుఉత్పత్తి తగ్గిపోగా వరిపంట వేయడానికి సాధ్యపడదు. నీటి యింజను క్రింద వరిపంట లాభదాయకం కాదు. కావున ప్రభుత్వం పై విషయాన్ని శ్రద్ధగా పరిశీలించవలసినదిగా మనవి చేయుచున్నాను.

బోధన్ ఆరెకోట్ల జగన్నాథరెడ్డి

* * *

స్వాతంత్ర్య సమర యోధులకు స్థానంలేదా?

అయ్యా!

గుంటూరు జిల్లా ఆహ్వాన సంఘం వారు, చీరాలలో జరిగే జిల్లా రాజకీయ మహాసభలకు జిల్లాలోని ప్రదేశ్ కాంగ్రెస్, జిల్లా కాంగ్రెస్ సభ్యులు జిల్లా పరిషత్, సమితులలోని కాంగ్రెస్ సభ్యులు, పార్లమెంటు, శాసన సభలలోని కాంగ్రెస్ సభ్యులు, మండల కాంగ్రెస్ సభ్యులు ప్రతినిధులుగా పాల్గొంటారని ప్రకటించారు.

ఈ ప్రకటన ఆశ్చర్యం కల్గిస్తుంది. ఏయన శాంతిదూత గాంధీమహాత్ముని నాయకత్వాన కాంగ్రెస్ సంఘముల ఆధ్వర్యాన వివిధ స్వాతంత్ర్య పోరాటములయందు పాల్గొని పనిచేసి, ఆస్తిపాస్తులను పోగొట్టుకొని, తుపాకిగుండ్లకు సహితం స్వాతంత్ర్య సమర యోధులను అట్టి ప్రతినిధుల జాబితాలో చేర్చకుండుట గర్హింపదగిన విషయం ఈవిషయంలో కష్టనష్టములను ఆత్మీయంగా అర్థం చేసుకొనగల నాయకుడు ఎ పి సి. సి. అధ్యక్షుడు శ్రీపి. తిమ్మారెడ్డి గారు వెంటనే కలుగజేసికొని స్వాతంత్ర్య సమర యోధులకుకూడా వివిధ జిల్లాలలో జరుగు ఆ మహాసభలయందు ప్రాతినిధ్యము కల్గించవలెనని కోరుచున్నాను.

తెనాలి పసుపులేటి కృష్ణమూర్తి

ప్రధాన కార్యదర్శి

ఆంధ్రప్రదేశ్, స్వాతంత్ర్యసమర యోధుల సంఘం

* * *

వైద్యుల రిజిస్ట్రేషన్‌కు గడువు రద్దుచేయాలి

అయ్యా!

ప్రతి రాష్ట్రములోను ఆయుర్వేద వైద్యుల రిజిస్ట్రేషన్‌కు కాలపరిమితి లేకుండా ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం పరిస్థితి భిన్నముగా ఉన్నది. అందులోను ఒకే చట్టము క్రింద హోమియోపతికి ఈ రాష్ట్రములో కూడా వైద్యుల రిజిస్ట్రేషన్‌కు కాలపరిమితిలేకుండా అవకాశమున్నప్పుడు ఆయుర్వేద ప్రాక్టీషనర్ల రిజిస్ట్రేషన్ విషయమైకూడా గవర్నమెంటు పోరు వారు కాలపరిమితి తీసివేయడం ధర్మం.

ఇప్పటికే యితర రాష్ట్రములలో రిజిస్టరయి మన రాష్ట్రములో ట్రాన్సఫరు క్రింద రిజిస్టరవ్వడం అవకాశము ఉన్నప్పటికీ చట్టము ననుసరించి వారిని కూడా రిజిస్టరుచేయకపోవడం,1 6-65 నుండి రిజిస్ట్రేషన్ నిలుపుదల చేయడం శోచనీయం. విరందరు రిజిస్టరగుటకు ఆంధ్ర ఆయుర్వేదబోర్డువారిని ప్రభుత్వం వారిని అవకాశము కల్పించవలసినదిగా కోరుచున్నాము. ఈ సందర్భంలో రిజిస్టరు కావలసిన వారు మహాజరము, బోర్డుకు, ప్రభుత్వమునకు పంపుకొనియున్నారు.

విజయవాడ.

క్రొవ్విడి సూర్యప్రకాశరావు.

* * *

బాన్స్‌వాడతాలూకాలో బస్సులకొరత

అయ్యా!

నిజామాబాద్ నుండి బిర్ కూర్ బాన్స్‌వాడకుదురూ ప్రస్తుతము మూడు బస్సులు మాత్రమేఉన్నవి. బస్సులు చాలక ప్రయాణికులకుచాలా ఇబ్బందిగా ఉన్నది. ప్రైవేట్ బస్సులసంఖ్య దినదినాభివృద్ధిగాఉయుతున్నది. పైగా ప్రైవేట్ బస్సులలో చార్జీలు అధికంగా ఉన్నాయి. ఆర్. టి. సి. బస్సులు సమయమునకు అనుకూలముగా లేనందున ప్రయాణికులు తమ అవసరంకొద్దీ ప్రైవేట్ బస్సులలో ప్రయాణము చేయక తప్పడంలేదు. ఇట్టి అనేక కారణములవల ప్రయాణీకులు అనేక బాధలకు గురిఅవుతున్నారు. కావున ఆర్. టి. సి అధికారులు, ప్రభుత్వమువారు ఇక్కడ బస్సులకొరత నివారణకు తగు చర్య తీసికొని, ప్రయాణీకులకు సౌకర్యములు చేకూర్చగలరని ఆశిస్తున్నాము.

రైల్వేనగర్ ఆర్. రామకృష్ణ

* * *

దోమకొండలో రోడ్ల దుస్థితి

అయ్యా!

దోమకొండ నిజామాబాద్ జిల్లాలో ఒకబ్లాక్ కేంద్రం అయినా ఇక్కడ రోడ్లు చెత్తచెదారముతో నిండి, పెంటకుప్పలుగా తయారవుచున్నవి. మురికికాలువలు మట్టితోనిండి నీరు ప్రవహించడంలేదు. వర్షాకాలంలో రోడ్లపై పడుచుటకు వీలులేకుండావున్నది. ఇక్కట విద్యుచ్ఛక్తి, నీటివసతిగా అన్నపేరుకు మాత్రమే కలవు. కావున ఇకముందైనా అధికారులు తగినశ్రద్ధ వహించి పరిస్థితిని చక్కచేయగలరని ఆశిస్తున్నాము.

దోమకొండ ఎ. రామన్న

"ఒకస్త్రీత

వాణిజ్యభూమి

హైదరాబాదుస్టాక్ ఎక్స్ఛేంజిలో ఆజమ్‌జాహి మిల్స్ వాటాలలో స్వల్పంగా వ్యాపారం

హైదరాబాదు జూలై 5

నేడు హైదరాబాదు స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం ఒక్క ఆజమ్‌జాహి మిల్స్ వాటాలకే పరిమితమైంది. అయితే బేరాలు మాత్రం గ్రిందటి ముగింపు ధర 50-00, వద్దనే జరిగాయి

ముగింపుధరలు (జూలై 5)

అర్డినరీ వాటాలు:- ఆజమ్ జాహి 50-00; డి. సి ఆర్. 74-00; ఎ. ఎస్. కె. 1-50; సిర్ సిల్క్ 6-31; ఉస్మాన్ షాహి 55-00; సూర్యలక్ష్మి 10-00. వెస్టర్న్ టెక్ స్టయిల్స్ 75-00 తెలంగాణా 10-00,

ఇంజనీరింగ్స్ ఆల్విన్ 11-31; హైదరాబాదు కన్‌స్ట్రక్షన్ 20-00; హైదరాబాదు కన్‌స్ట్రక్షన్ కొంత భాగం చెల్లించినది. 7-50; మోపెడ్స్ ఇండియా 10-00 ఆంధ్రాఫౌండ్రి 7-50

కెమికల్స్:- కెమికల్ ఫార్మ్యూటికల్ 15-00 కెమికల్ ఫెర్టిలైజర్స్ 7-50 ఐయోకెమికల్స్ అండ్ సింథెటిక్స్ 4-62, కోరమాండల్ ఫెర్టిలైజర్స్ 10-12.

మిశ్రమజాబితా:- సింగరేణి కాలరీస్ 9-75; వజీర్ సుల్తాన్ టొబాకో 82-50; తుంగభద్రఇండస్ట్రీస్ 10-00 హైదరాబాద్ రోలర్ ఫ్లోర్ 5-75 అప్పెక్స్ సిమెంట్ 86-00 పోటరీస్ 12-00. వస్త్రమ్ సిమెంట్స్ 10-00 ఇండియన్ టెలిఫోన్ కేబుల్స్ 100-00.

ఆటోఫిన్ లిమిటెడ్ 47-00 సిర్పూర్ పేపర్ 11-12 నిజామ్ షుగర్ 58-40

గవర్నమెంటు సెక్యూరిటీలు:-

ఆంధ్రప్రదేశ్ రుణాలు 4 3/4 శాతం (1976) 97-25. 4 1/2 శాతం. (1974) 97-75 4 1/4 శాతం (2970) 97-00, (1972) 92-00, 4 శాతం (1967) 97-00, (1968) 97-00 (1969) 96-50 (1971) 96-25.

హైదరాబాదు స్టేట్ రుణాలు 4 శాతం (1967) 97-00, (1968) 97-00.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బాండ్లు (1970) 93-00 4 3/4 శాతం (1976) 94-00.

డిబెంచర్లు:-

తుంగభద్ర ఇండస్ట్రీస్ 7 శాతం 900 00.

ప్రిఫరెన్స్ షేరులు జాబితా:-

నిజామ్ షుగర్ 8 శాతం 19-75 నిజామ్ షుగర్ 4 శాతం 15-00 సిర్పూర్ పేపర్ 6 శాతం 82-76 సిర్ సిల్క్ 6 శాతం 125-00 వజీర్ సుల్తాన్ 7 శాతం 89-75 వస్త్రమ్ సిమెంట్ 9.3 శాతం 100-00 ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 9 5 శాతం 100-00; సూర్యలక్ష్మి కాటన్ 9 5 శాతం 10-00 వెస్టర్న్ టెక్ స్టయిల్స్ 9.5 శాతం 100-00: ఆంధ్రా పౌండ్రి 9 3 శాతం 75.00, తెలంగాణా స్పిన్నింగ్ 9.3 శాతం 10-00,

రైలేలు:-

ఎస్.ఎస్. రైల్వే 5 శాతం 210-00 ఎస్.ఎస్. రైల్వే 5 శాతం 220.00.

నూనెగింజల మార్కెట్

హైదరాబాదు జూలై 5

రెడీ ధరలు :-

ఆముదాలు 84-00. ఆముదం 17-37. వేరుశెనగ 112-00 వేరుశెనగ నూనె 25-50 వేరుశెనగ కేకు 82-00

కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజి

కలకత్తా. జూలై 5

నేడు కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజిలో అపరేటర్లు పరిమితం అవకి చూపబోవడంతో స్వల్పంగా జరిగిన వ్యాపారంలో ధరలు పరిమిత పరిధిలో హెచ్చు తగ్గులుచూపి బేరాలు పరిమితంగా సాగాయి. బిర్లా జనపనార వాటాల ధర మాత్రం గతంలోని తగ్గుదలను కొంత మేరకు భర్తీ చేసుకుంది

ముగి పుధరలు (జూలై 5)

క్లియర్డ్ సెక్యూరిటీలు:-

బిర్లా జనపనార 26-93, డన్‌లప్ రబ్బర్ 24-56, గెస్టీన్ విలియమ్స్ 21-62. హిందుస్తాన్ మోటార్స్ 16-47 తైపూర్ ఉడ్ గ్ 9-27 ఇండియన్ అలూమినియమ్ 29-69, ఇండియన్ కేబుల్ 32-25, బుర్రాకూర్ బొగ్గు. 13-94. ఇండియన్ కాపర్ 2-89 ఇండియన్ బరన్ 10-54, ఓరియంట్ పేపర్ 33-38 రోహ్‌టాస్ ఇండస్ట్రీస్ 8-59 వెస్ట్ స్టయిల్ మెషిన్ 22-60.

వాన్ క్లియర్డ్ సెక్యూరిటీలు:- 4 శాతం (1931) 89-10,

కాటన్స్:- న్యూ విక్టోరియా 0-78, జయశ్రీ 11-37,

బొగ్గు: స్టాండర్డ్, 9-12,

జనపనార:- అజిత్ యన్స్ 105-00 జాలీ 139-00 బర్నాగూర్ 168-0 కాలెడోనియన్. 108-00 డల్హౌసీ 99 0 , గ్యాంజెస్ 10-32. సెలిమన్ 6-06 న్యూసెంట్రల్ 7-87, రిలయన్స్ 6-56.

మెటలింగ్స్:- మెటల్ కార్పొరేషన్ 5-50.

సిమెంట్:- సోన్ వ్యాలీ 2-67

కెమికల్స్:- అల్కాలీ 29-25, కెమికల్ అండ్ పెపర్ 1 44 ఇండియన్ ఎక్స్‌ప్లోజివ్ 28.00

ఇంజనీరింగ్స్ - బిటానియా 9-87 బర్న్ కంపెనీ 226 00 ఇండియన్ సేషన్ వ్యాగన్ 28-62. జెన్నెప్ 21-75

మిశ్రమజాబితా:- ఏసియాటిక్ ఆక్సిజన్ 6 00 అసోసియేటెడ్.

వ్యాపారం- 23-75 బిటిమ్ ఇండియా కార్పొరేషన్ 8-81. డైయర్ మీకిన్ బ్రైవెరీస్ 22-25. గుడ్ ఇయర్ 17-12 గ్వాలియర్ రేయాన్స్ 39-06 హిందుస్తాన్ అల్యూమినియమ్ 13-44 ఇండియల్ టొబాకో 7-62 ఇంటెక్ స్టైర్స్ 5-44 కె.కె సింథెటిక్స్ 11-19. మెటల్ బాక్స్ 26 00 ఫిలిప్స్ ఇండియా 2-50 వ్యాలీ ఇండియా 111-00, యూనివరల్ ఎలెక్ట్రిక్ 7-25 పూల్ కూంబర్స్ 7-69.

పేపర్ మిల్స్:- బెంగాల్ 28.75 స్టార్ 9-00. టీటాఘడ్ 8-75

షిప్పింగ్:- ఇండియా స్టీమ్‌షిప్ 5-81, పోర్ట్ 13-00

టీ:- హూలుంగూరి. 183-00 లాక్‌టోరా 13 18

ప్రిఫరెన్స్ వాటాల జాబితా.-

కాటన్స్:- న్యూ విక్టోరియా 1-75

కెమికల్స్:- అల్కాలీ 74-50

పేపర్స్:- ఓరియంట్ (ప్రథమ) 83-00.

షిప్పింగ్:- ఇండియా స్టీమ్‌షిప్ 62-00.

మద్రాసుస్టాక్ ఎక్స్ఛేంజి

మద్రాసు జూలై 5

నేడు మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం కొన్ని ప్రముఖ కంపెనీల వాటాలలోనే జరిగి స్థిరపడి తగ్గుదలలో ఉంది.

దక్కన్ సుగర్స్ వాటాలధర 5 పైసలు తగ్గింది.

ప్లాంటెంగ్స్‌లో బ్లూ మౌంటెన్స్ వాటాలధర ఒక్క పైసా తగ్గింది.

టెక్ స్టయిల్స్‌లో సౌత్ ఇండియా బిస్కోత్ వాటాలలో గ్రిందటి ముగింపు ధర స్థాయిలోనే బేరాలు జరిగాయి.

మిశ్రమజాబితాలో ఇండియా సిమెంట్స్ వాటాలధర 2 పైసలు మెట్టూరు కెమికల్స్ వాటాలధర 5 పైసలు తగ్గాయి

ముగింపు ధరలు (జూలై 5)

బాయిదా జాబితా:-

దక్కన్ సుగర్స్. 9-75, బ్లూమౌంటెన్స్ 2-08, కొచ్చిన్ మలబార్స్ 5-40 కళ్యాణిడేలెడ్ కాఫీ 25-50 బొక్కలానిస్యాలీ 2-95, పెరియకర పత్తై 8-50, లక్ష్మి 132-00, మదురా 82-50, సౌత్ ఇండియా సీకోజ్ 118-00. తిరువాన్కూర్ రేయాన్స్ 17-10. అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ 18-50. అశోక్ లీల్యాండ్స్ 6-00 దాల్మియా సిమెంట్ 13-40, ఇండియా సిమెంట్ 5-05 మెట్టూరు కెమికల్ 12-25.

నగదుజాబితా:-

సెక్యూరిటీలు: భారత ప్రభుత్వ రుణాలు 4 1/8 శాతం (1985) 98-00 (1986; 99-90. మద్రాసు ప్రభుత్వ రుణాలు 4 1/4 శాతం (1970) 94-00 4 1/4 శాతం (1972) 91-90, 4 1/4 శాతం (1974) 91-60.

బ్యాంకులు:- ఇండియన్ బ్యాంకు 151-60, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు 137-00, పంజాబ్ నేషనల్ బ్యాంకు 20-12

మగర్స్:- ఆంధ్రా 11-65 కాపేరి 87-00 ఇ. ఐ. డి. 33-00, ఇ. ఐ. పి. 22-30 మైసూరు 17-97.

రబ్బర్స్:- టైర్లాస్ 4-05. మలంకరా 16-75. రాజగిరి 24-25 పైకుదం 84-40.

టీ:- దేవహోలా 29-85. హైలెబూరియా 11-80. హైల్యాండ్ 14-92 హాస్‌మళ్ 21-10 పార్క్ సైడ్ 23-62. పీర్ మేడ్ 22-25. యునైటెడ్ నీలగిరి 21-37.

కాఫీ:- కాఫీ ల్యాండ్స్ 17-30 రాజేంద్ర 12-00.

టెక్ స్టయిల్స్ - టెంగు తూరు వులెన్స్ 271-50. బింగ్ హామ్స్ 248-00, కోయంబత్తూరు వయోనీర్ 194-00, ధనలక్ష్మి 170-00 మెట్టూరు ప్రీమియర్ 264-00, రాజలక్ష్మి 79-00 వసంత 212-00 వెంకటేశ 134-00

సిమెంట్స్:- ఒరిస్సా 10-75.

కెమికల్స్:- ఫ్యాక్టీస్ 4-80, తిరువాన్కూర్ కెమికల్స్ 18-75.

ట్రాన్స్‌పోర్ట్స్:- స్టాండర్డ్ మోటార్స్ 10-00 ట్యూటిల్ ఇన్వెస్ట్ మెంట్స్ 168-00

మిశ్రమజాబితా:- విస్సీ 267-50, కార్పొరేండమ్ 176-00 మద్రాసు రబ్బర్ 3-95. ప్యారిస్ కన్ఫెక్షనరీ 2-57, ఇండియా 109-50. టెక్స్‌టూల్స్ 114-00 యునైటెడ్ బ్రెవెరీస్ 18-90. వెస్టర్న్ ఇండియా ప్లైయుడ్స్ 188-50.

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి

బొంబాయి జూలై 5

నేడు బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజిలో తక్కువ స్థాయిలో వ్యాపారం నిలకడగా సాగింది. బేరాలు మాత్రం కొన్ని ప్రముఖ కంపెనీల వాటాలకే పరిమితమైనాయి. మొత్తంమీద ముగింపుధరలు మిశ్రమ ధోరణిలో ఉన్నాయి

స్టీల్స్‌లో కాకా అర్డినరీ వాటాధర నిలకడగా ఉండగా ఇండియన్ బరన్స్ వాటాలధర స్వల్పంగా పెరుగుదల చూపింది.

టెక్ స్టయిల్స్‌లో సెంచారిమిల్స్ కోహినూర్ మిల్స్ వాటాలధర స్వల్పంగా పెరిగింది స్టాండర్ మిల్స్ వాటాలలో తగ్గు స్థాయిలో బేరాలు జరిగాయి

మిశ్రమ జాబితాలో నేషనల్ రేయాన్స్ ప్రీమియర్ కన్‌స్ట్రక్షన్ బేలాపూర్ సుగర్స్ వాటాలధర స్వల్పంగా తగ్గుదల చూపాయి ఇండియన్ డైస్టఫ్ వాటాలధర స్వల్పంగా పెరుగుదల చూపింది. గ్వాలియర్ రేయాన్స్, కాకా లో మోటర్స్ సిండియా, కాకా కెమికల్స్ వాటాలధర స్వల్పంగా పెరిగాయి

ముగింపు ధరలు (జూలై 5)

స్టీల్స్:- కాకా అర్డినరీ 151-50 ఇండియన్ బరన్ 25-45.

టెక్ స్టయిల్స్:- బొంబాయి డైయింగ్ 55-50 సెంట్రల్ ఇండియా 77-50 సెంచరీ 524-00 ఇండియా యునైటెడ్ అర్డిన 815 20 ఇండియా యునైటెడ్ కాయిదా 1-62. కోహినూర్ 291-00 స్టాండర్డ్ 420-00 వస్త్రదేశ 232-00

మిశ్రమజాబితా:- అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీ 147-00. బేలాపూర్ సుగర్స్ 188-00 బొంబాయి బర్మాపాకరీ 46-70 బొంబాయి పెట్రోల్ 1-41 ఇండియన్ కాపర్ 3-00 కేసవల్ రేయాన్స్ 391-50, హిందుస్తాన్ మోటార్స్ 16-40, ప్రీమియర్ ఆటోమొబైల్ 83-50, ప్రీమియర్ కన్‌స్ట్రక్షన్ 191-00, సిండియా 14-28, కాకా కెమికల్ 19-00 కాకాలో కో మోటర్ 285-00, వోల్టాస్ 206 00 ముకుంద్ బరన్ 16-08. టాటా 157-50. కాకాఇంక్స్ 41-50. ఒరిస్సాసిమెంట్ 10-64 కాకాఆయిల్స్ 44.50 చాల్ చంద్‌నగర్ 155-00, విమ్‌కో 200-00

నగరమార్కెట్

కె.జయప్రకాశ్ రామ్ అండ్ కంపెనీ

ఫోన్; 41256

100కిలో గ్రాముల తూకం

సోమవారం, 5-7-1965

తెల్ల జొన్నలు	69-00	72-00
చస్టి జొన్నలు		
పచ్చ జొన్నలు	62-00	64-00
పసుపు	85-00	122-00
కందులు	84-50	87-50
ఎర్రకందులు	74-00	76-50
పెసలు	85-00	90-75
మినుములు	59-00	65-00
శనగలు	116-00	117-00
ఉలవలు	60-00	61-00
తెల్లం	35-00	48-00
మిర్చి	160-00	195-00
చింతపండు	100-00	195-00
ఉల్లిగడ్డ	18-50	18-44
గోధుమలు	112-00	120-00
ఎర్రగోధుమలు	90-00	95-00
మక్కగోధుమలు	102-00	104-00
కుసుమలు	72-00	75-00
నువ్వులు	140-00	189-00
యిలాతిపలుకు	110-00	112-00
పెనుబస్తా.	139-00	140-00
ఆముదాలు	72-00	81-00
వత్తిగింజలు	51-00	54-00
పెద్దకందిపప్పు	117-00	120-00
చిన్నకందిపప్పు	100-00	104-00
మినప పప్పు	83-00	89-00
పెసరపప్పు	115-00	119-00
శెనగపప్పు	128-00	138-00
సిరిపెనగపప్పు	112-00	—
ధనియాలు తూ॥	150-00	170-00
యిలాతిశాయ	85-00	95-00
నూనె (10 కిలోలు)	25-50	25-75

బొంబాయి మార్కెటు

సోమవారం, 5-7-65

వెండి రెడి	291-50
వుదీన	95-00
పాదరసం	4900
కర్పూరం	29-00
రాగి	950-00
సీసం	480-00
తగరం	298-00
తుత్తునాగం	298-00
కొబ్బరి నూనె	44-75
మిరియాలు	220-00
లవంగాలు	356-00

నూనెగింజలు రెడీ

వేరుశెనగ పెద్దవి	63-00
ఎజాం	63-75
కోరమాండల్ రెడీ	64-50
అవిసె పెద్దవి	55-25
అవిసె చిన్నవి	53-00
ఆముదాలు పెద్దవి	54-50
ఆముదాలు (మద్రాస్)	48-02
వేరుశెనగ నూనె	25-50
అవిసె నూనె	22-60
ఆముదము (మొదటి)	
ఆముదము (రెండు)	—



సహకారమంత్రి శ్రీ తరిమెల నరసింహారెడ్డి జూలై 4న సికింద్రాబాద్ జూలాజికల్ పార్కులో 13వ వనమహోత్సవానికి ప్రారంభోత్సవం జరిపినప్పటి దృశ్యం. ఈ పార్కింగోత్సవానికి వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి అధ్యక్షత వహించారు.

అధికార భాషగా సంస్కృతం

విస్తృత ప్రచారం సాగించడానికి ప్రముఖులతో "సంస్కృత విధానసభ" ఏర్పాటు

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్ జూలై 5

సంస్కృతాన్ని అధికార భాషగా చేయాలంటూ శ్రీ యుతులు ఆచార్య మామిడిపూడి వెంకటరంగయ్య, తెన్నేటి విశ్వనాథం, నిరంజన్ వెంకటేశయ్య, ఎస్. టి. వరదాచారి, అర్యేంద్ర జగతశర్మ, దేవార్ల వెంకటావధాని, కె. లక్ష్మణశాస్త్రి యం ఆనందం ప్రభృతులు ఇటీవల రాష్ట్రపతి డా॥ జాకీర్ హుసేన్‌ను కలుసుకొని విజ్ఞాపనపత్రం అందజేశారు.

సంస్కృతం అధికార భాషగావడం అన్ని రాష్ట్రాల వారికీ ఆమోదయోగ్యం కాగలదని. అధికార భాషా సమస్యను పురస్కరించుకొని చెలరేగుతున్న వైషమ్యాలు సమసిపోగలవని వారు విజ్ఞాపనపత్రంలో పేర్కొన్నారు.

ఏవిషయాన్నైనా సులభంగా వ్యక్తీకరించడానికి ఉత్తమసాధనమైనదీ సంస్కృత భాష పఠనాన్ని గ్రంథాలలో నున్నంతమైనదీ ఉందనీ దేశ భాషలన్నిటికీ మాతృకగా ఉందనీ వారు వివరించారు.

భారతీయ సంస్కృతికి సంస్కృతమే ప్రాణాధారమనీ. స్వతంత్ర భారతానికి వ్యావహారిక భాషగా ఉండగలిగినది సంస్కృత మొక్కటేనని విజ్ఞాపన పత్రంలో స్పష్టపరచారు.

రాష్ట్రపతి వారి అభిప్రాయాలు సావధానంగా వినినరళ సంస్కృతభాషా పట్టపర భూయిష్టమైన హిందీకంటె మేలని ఏనాటికైనా సంస్కృతం యావద్భారతానికి వ్యావహారిక భాష కావాలనే కాంక్ష వాంఛిస్తున్నానని అన్నట్లు తెలిసింది సంస్కృతానికి అనుకూలంగా ప్రజాభిప్రాయాన్ని నిర్మించవలసిన అవసరాన్ని రాష్ట్రపతి నొక్కి చెప్పినట్టు తెలుస్తున్నది.

జూన్ 30న కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయంలో జరిగిన బహిరంగ సభలో సంస్కృతాన్ని అధికారభాష చేయాలని కోరుతూ ఒక తీర్మానం ఆమోదించారు ఈ సమావేశానికి ఆచార్య మామిడిపూడి వెంకటరంగయ్య అధ్యక్షత వహించారు

శ్రీ యుతులు యస్. టి. జి. వరదాచార్యులు, ప్రద్యుమ్నాచార్యులు మాధవరామశర్మ లక్ష్మణశాస్త్రి రామరాజు ప్రభృతులు సమావేశంలో ప్రసంగించారు.

ఆచార్య మామిడిపూడి వెంకటరంగయ్య అధ్యక్షోపన్యాసం చేస్తూ హిందీ అధికార భాష కావడంతో అఖిలభారత పోటీ పరీక్షలు హిందీలో జరుపవలసి ఉంటుందనీ ఈ పరీక్షలు 14 ప్రాంతీయ భాషలలో నిర్వహించాలనీ కూడా నిర్ణయించారనీ. ఇది ఆచరణయోగ్యం కాదనీ అన్నారు. ప్రాంతీయ భాషా నాశాలు ప్రోత్సహించి దేశ విచ్ఛిత్తికి దారితీసే ప్రమాదముందని హెచ్చరించారు. ఒక విద్యార్థి మూడు భాషలు అభ్యసించవలసిరావడం ఫలితంగా ప్రావీణ్యం దెబ్బతినగలదని ఆయన అన్నారు హిందీ నేర్చుకోవడానికి మదరాసులో ముఖ్యంగా దక్షిణాదిభాష నభ్యసించడం పట్ల జాతీయతాపాలక అనాసక్తి విభాషా సూత్రం వైఫల్యాన్నే సూచిస్తున్నాయని ఆయన అన్నారు

అన్ని భాషలకూ మూలభాషయైన సంస్కృతం దాని విడి భాషలకు అన్యంత సన్నిహితభాషగా ఉన్న సంస్కృతం నిజఃభారతావనికి అధికారభాష కావడంతప్ప భాషాసమస్యకు వేరు పరిష్కారమార్గం లేదని ఆయన అన్నారు.

శ్రీ ఆరవముదు అయ్యంగార్ మాట్లాడుతూ హిందీకంటే సంస్కృతం అధికారభాష కావడం సర్వ విధాలా శ్రేయస్కరమని. ఆధునిక సాంకేతిక వైజ్ఞానికాభివృద్ధికి తగిన పదజాలాన్ని అందివ్వగల స్థోపతకక్కు సంస్కృతానికే ఉందని అన్నారు

శ్రీ జమ్మల మడక మాధవరామశర్మ మాట్లాడుతూ సంస్కృత భాషాభివృద్ధికి ప్రయోజనకరమైన అనేక సూచనలు చేశారు

శ్రీ యస్ టి.జి. వరదాచార్యులు సంస్కృత భాషా ప్రాశస్త్యాన్నిగురించి వివరించారు.

శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి ప్రసంగిస్తూ భారతీయ భాషలకేగాక ప్రపంచభాషలన్నిటికీ సంస్కృతభాషతో గల సన్నిహిత సంబంధాన్ని సోదాహరణంగా వివరించారు ముఖ్యంగా రష్యన్ పర్ష్యన్ మొదలైన భాషలలోని పదాలను పేర్కొంటూ సంస్కృత పదాలతో అవి ఎంతగా పోలిఉన్నాయో వివరించారు. సంస్కృత భాషా కోవిదులకు స్వాగతం చెబుతూ పద్యాలు చదివారు డాక్టర్ బి రామరాజు శ్రీ వి. టి విరామానుజస్వామి కూడా ప్రసంగించారు.

సంస్కృత భాషా ప్రచారానికి సంస్కృత విధానసభ పేర ఒక సంస్థ నేర్పాటుచేశారు ఈసంస్థకు శ్రీ వెంకటరంగయ్యఅధ్యక్షుడుగానూ శ్రీ తెన్నేటి విశ్వనాథం సమావేశ కర్తగానూ వ్యవహరిస్తారు.

'మేఘ సందేశం' ప్రతి వరంగల్‌లో లభ్యం

హైదరాబాద్ జూలై 5 (యు ఎస్ ఐ)

వరంగల్, గుంటూరు, నల్గొండ కడప కర్నూలు జిల్లాలలో రాష్ట్ర పురావస్తు శాఖ ఇటీవల నిర్వహించిన పరిశోధనలలో ఆంధ్రుల చరిత్రకు సంబంధించిన అనేక ముఖ్య ఘట్టాలు బయటపడ్డాయని డాక్టర్ ఎస్ వెంకట రమణయ్య చెప్పారు

ఈ పరిశోధనలలో లభించిన శాసనాలు, శిలా శాసనాల ఆధారంగా ఆంధ్రుల చరిత్రను తిరిగి రచించవచ్చునని ఆయన చెప్పారు

11 12 శతాబ్దాలకు చెందిన కాకతీయులు 2-3 శతాబ్దాలకు చెందిన ఇక్ష్వాకులు 6-7 శతాబ్దాలకు చెందిన రాష్ట్రకూటులు 7-8 శతాబ్దాలకు చెందిన బాదామీచాళుక్యుల చరిత్రను ఇప్పుడు మరింత సమగ్రంగా రచించవచ్చునని ఆయన చెప్పారు.

కాళిదాసు రచించిన "మేఘ సందేశం" వంటి 75 శ్లోకాల మేఘ సందేశ కావ్యం వరంగల్ జిల్లాలో కూడ వచ్చినదనికూడా ఆయన వెల్లడించారు.

కొత్తరైల్వే జోన్ కార్యాలయ భవనాలకు 2న శంకుస్థాపన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాద్, జూలై 5

గత గురువారం నాడు ఇక్కడికి వచ్చిన సెంట్రల్ రైల్వే చీఫ్ ఇంజనీర్ డి. వి. ఎస్ సాఠే (బొంబాయి) రైల్వే బోర్డు సివిల్ ఇంజనీరింగ్ డైరెక్టర్ శ్రీ బాలిగ డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ శ్రీ యం రామచంద్రన్ వెంటరాగా కొత్తరైల్వే జోన్‌కొరకు భవనాలు నిర్మించడానికి వివిధ స్థలాలకు వెళ్లి వాటిని పరిశీలించారు. శ్రీ వి ఎస్. సాఠే, శ్రీ బాలిగ, డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ ఎ. ఆర్. సుందర రాజన్‌తోకలిసి రైల్వేరిక్రియేషన్ క్లబ్ గ్రౌండ్‌లో జోనల్ కార్యాలయాల కొరకు నిర్దేశించినస్థలాన్ని కూడాతనిఖీ చేసారు

సౌత్ సెంట్రల్ జోన్ కార్యాలయాల కొరకు రైల్వే రిక్రియేషన్ గ్రౌండ్ సమీపాన 80లక్షల రూపాయల అంచనా ఖర్చుతో నిర్మించే భవనాలకు కేంద్ర రైల్వేమంత్రి శ్రీ ఎస్. కె పాటిల్ ఈ నెల 22న శంకుస్థాపన చేస్తారు. రైల్వే రిక్రియేషన్ గ్రౌండ్ సమీపాన జోనల్ కార్యాలయ భవనాల శంకుస్థాపన కనక సంబంధించిన సభా వేదికను చురుకుగా జరుగుచున్నవి సెంట్రల్ రైల్వే చీఫ్ ఇంజనీర్ శ్రీసాఠే సివిల్ ఇంజనీరింగ్ నిరింగ్ రైల్వే డైరెక్టర్ శ్రీ బాలిగ రాష్ట్ర ముఖ్యమంత్రిని రాష్ట్రప్రభుత్వ చీఫ్ సెక్రటరీని కలుసుకొని ఈ నెల 22న కేంద్ర రైల్వేశాఖ మంత్రి జరిపే జోనల్ కార్యాలయభవనాల శంకుస్థాపన సందర్భంలో అవసరమైనవన్నీ పట్టుకొని క్రమగతిని జరుగుచున్నట్టు తెలియ చేసారు.

నాల్గవ ప్రణాళికలో రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి 60 కోట్ల కేటాయింపు

హైదరాబాద్ జూలై 5 (ఎ ఎన్ ఐ)

ఐదవ తక్కువ ఫ్యాక్టరీని రాష్ట్రంలో నెలకొల్పడంవల్ల ప్రాంతీయ అసమానతలాలవారు తగ్గగలదని పరిశ్రమలశాఖ డైరక్టర్ శ్రీ వి. ప్రభాకర రెడ్డి అన్నారు.

రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని గురించి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనమిక్స్‌లో ప్రసంగిస్తూ రాబోవు ప్రణాళికలో పారిశ్రామికాభివృద్ధికి 60 కోట్ల రూపాయలు కేటాయించినట్టు ఆయన తెలిపారు.

ఎరువుల ఫ్యాక్టరీలవంటి భారీ రసాయన కర్మాగారాలను అవసరమైన యంత్ర విడిభాగాలను తయారుచేసే నిమిత్తం 4 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన ఫ్యాక్టరీని కూడా విశాఖపట్టణంలోనే కేంద్రం నెలకొల్పగలదని ఆయన విశ్వాసం ప్రకటించారు.

శ్రీ ఎస్. వి అయ్యర్ సందర్భోచిత వివరణ నిచ్చారు.

క్రికెట్ సలహాసంఘ అధ్యక్షపదవికి విజ్జీ రాజీనామా

న్యూఢిల్లీ, జూలై 5 (యు ఎన్ ఐ.)

క్రికెట్ కంట్రోల్ బోర్డు యూనివర్సిటీ సలహా సంఘ అధ్యక్ష పదవికి విజయనగర మహారాజ్‌కుమార్ విజ్జీ రాజీనామా చేసారు అఖిల భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు ఉపాధ్యక్షుడుగా నియమితులైనందున సలహాసంఘ అధ్యక్ష పదవికి రాజీనామా ఇస్తున్నట్టు ఆయన రాజీనామాలేఖలో వివరించారు.

ఉస్మానియా ఆస్పత్రిలో నర్సుల సమ్మె

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 5

గత వారంలో ఉస్మానియా ఆస్పత్రిలోని ఒక నర్సుపై దౌర్జన్యం జరిగిన స్వీపర్‌పై ఆస్పత్రి అధికారులు చర్య తీసుకొనవ నందుకు నిరసన ప్రకటిస్తూ ఆస్పత్రిలోని 800 నర్సులు నేడు ఉదయం సమ్మె చేసారు పనిలో ప్రవేశించవలసిందని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ యం రమేష్‌కుమార్ నర్సులకు సలహాయిస్తూ దౌర్జన్య ఆరోపణగురించి నర్సుల ప్రతినిధి వర్గం తెలిపే విషయాలనువినడానికి తన సంసిద్ధతను తెలియ చేసారు.

నర్సుపై దౌర్జన్యం చేసిన ఈ స్వీపర్‌ను మరో ఆస్పత్రికి బదిలీ చేయడం జరుగుందని ఆయన నర్సుల ప్రతినిధి వర్గానికి హామీ యిచ్చినట్టుతెలుస్తున్నది

మూడు వారాలక్రితం నర్సును కొట్టినట్టు స్వీపర్‌పై ఆరోపించబడిన ఈ సంఘటన గురించి ఫిర్యాదు అందగానే కేసు విచారణకు ఉత్తర్వులు జారీ అయినాయి.

నర్సును కొట్టి స్వీపర్‌ను సస్పెండ్ చేయడం జరిగింది స్వీపర్‌పై విధించిన సస్పెన్షన్ ఉత్తర్వును రద్దు చేయడం వల్ల నర్సులు కోపోద్రిక్తులైనారు

రాష్ట్రపతి నిలయం వార్తలు

రాష్ట్రపతి నిలయం బొలారం, జూలై 5 (పి.టి.ఐ.)

రాష్ట్రపతి డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్‌ను శ్రీయుతులు టి. విశ్వనాథ శర్మ, టి సుబ్రహ్మణ్యశర్మ, పి వి కృష్ణమాచారి, డి. రామకృష్ణయ్య డాక్టర్ కె. హనుమంతరావు, వేదుల మధ్యాహ్నం రాష్ట్రపతి నిలయంలో కలుసుకొన్నారు. పాలుంత్రం అయ్యనమ శ్రీ యం అజీజుల్లా డాక్టర్ యం యం. సిద్దికీ భారతీయ దళిత జాతుల సంఘం తెలంగాణా శాఖ అధ్యక్షులు శ్రీమతి టి ఎస్ సదాలక్ష్మి రాష్ట్ర మంత్రి తదితర కార్యవర్గ సభ్యులు శ్రీ ఎస్ బి. పి. పట్టాభిరామారావు కలుసుకొన్నారు తర్వాత రాష్ట్రపతి నిలయంలో జరిగిన కుమారి జయశ్రీ నృత్య ప్రదర్శనానికి రాష్ట్రపతి హాజరైనారు.

కమీషనర్ కార్యాలయం
(పౌర సంబంధముల శాఖ)
హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అ. ప్ర.
నెం. 588/ఎ1/పి ఆర్ యస్/65
తేది: 3-7-65

నోటిఫికేషన్

ఈ కార్యాలయం యొక్క నోటిఫికేషన్ నెం 588/ఎ1/పి ఆర్. యస్. తేదీ 29 6-1965, నకు సంబంధించి 30 6 1965 దక్కన్ క్రానికల్ డైలీ న్యూస్ మరియు 1-7-1965నాడు సూర్యా-ఇ-దక్కన్, ఆంధ్రభూమి పత్రికలలో ప్రచురింపబడిన మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన హైదరాబాద్ డివిజన్‌లోని 802 మున్సిపల్ అడ్వర్టయిజ్‌మెంట్ స్థలములను మరియు 68 పంగిల్ బరన్ ప్రేములను తప్పనిసరిగా ఉపయోగించుకొను నిమిత్తం టెండర్లను కూడాలను చేయుటకు నిర్ణయించబడిన తేదీ 12 జూలై 1965 శుక్రవారము అయినందువల్ల చివరితేదీని 12 జూలై 1965 బదులుగా 13 జూలై 1965 సాయంత్రం 3 గంటలకు మార్పుచేయనైనది.

కమీషనర్
హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

నోటిఫికేషన్

ఒక్కొక్కటి 20"x8" స్థూలపొడవులోనున్న 20 టన్నుల (20000 కిలోగ్రాములు) శక్తివంతమైన 4 తూకపు బ్రిడ్జీలను కొనుటకుగాను నీలు చేయబడిన కొటేషన్లు దిగువ సంతకం చేసిన వారి కార్యాలయంనకు 18-7-1965 సాయంత్రం 4 గంటలలోగా చేరవలసి కోరబడుచున్నవి ఇతర వివరములను హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన సిటీఇంజన

కచ్‌పై మధ్యవర్తిత్వం పద్ధతితమవిజయంగా పాక్ మంత్రిప్రగల్భాలు

పెషావర్, జూలై 5 (రాయిటర్)

కచ్‌రాణ్ వివాదంపై మధ్యవర్తిత్వ సూత్రానికి ఇండియాను అంగీకరింపచేయడంద్వారా పాకిస్తాన్ మహావిజయం పొందించినదని పాక్ సమాచార శాఖ మంత్రి కాజీ మహబుద్దీన్ అన్నారు.

మహబుద్దీన్ గత శనివారంనాడు ఇక్కడ పౌర సన్మాన సభలో మాట్లాడుతూ, పాకిస్తాన్‌తో వివాదాల పరిష్కారానికి మధ్యవర్తిత్వం పద్ధతిని ఇండియా ఇంతవరకు నిరాకరిస్తూ వచ్చినదని చెబుతూ, కచ్ రాణ్ పై మధ్యవర్తిత్వానికి ఇండియా ఇప్పుడు అంగీకరించినందువల్ల, కాశ్మీర్‌తోసహా ఇతర సమస్యల పరిష్కారానికికూడా ఇదే మార్గాన్ని వర్తింపచేయవచ్చునని అన్నారు.

అల్జీరియాలో సైనిక నియంతృత్వం నెలకొల్పేయోచన లేదు

బౌమదీయన్ స్పష్టీకరణ

కైరో జూలై 4 (ఎ.ఎఫ్.పి)

అల్జీర్స్‌లో సైనిక నియంతృత్వాన్ని నెలకొల్పే యోచన తనకులేదని కర్నల్ బౌమదీయన్ నేడు ప్రకటించారు.

"అహ్రార్" అనే ఈజిప్షియన్ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కర్నల్ బౌమదీయన్‌పై విషయం చెప్పారు.

అల్జీరియా ప్రజల జీవన విధానానికి అనుగుణమైన సోషలిస్టు వ్యవస్థను స్థాపించడానికి కృషిచేయడం మాతన పాలకవర్గ విధానమని కర్నల్ బౌమదీయన్ ప్రకటించారు.

అల్జీరియా దేశానికి విశిష్టమైనదిగా తమ అనుభవాలకు, తమ సాంకేతికతమ ఉద్యమానికి తమ జీవన విధానానికిఅను గుణమైన సోషలిజం తమ లక్ష్యమని ఆయన అన్నారు. ఈ మార్పు సందర్భంలో బెన్ బెల్లావలె కొందరు మార్పవలసి రావడం అనివార్యమని ఆయన వివరించారు.

ఇటీవలవిన వాన్ని నిర్వహించివలసిన పేర్లు త్వరలో ప్రకటించగలమని విప్లవ కౌన్సిలని రహస్యంగా ఉంచడం తమ అభిమతం కాదనీ, అవసరమైన ప్రచారం ఇప్పటికే ఇరువరకై ప్రకటించడం జరగలేదని బౌమదీయన్ అన్నారు. పాక్ తన్నిమ రాజ్యాలతో వ్యవహరించడంలో అల్జీరియా తటస్థ విధానాన్ని అవలంబిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

వర్ధమాన దేశాలకు ఇండియా సహాయం

వర్తమాన సంవత్సరంలో పెరిగే అవకాశం

న్యూఢిల్లీ, జూలై 5 (యు.ఎన్.ఐ)

ఇండియా, ఇతర వర్ధమాన దేశాల మధ్య సాంకేతిక ఆర్థిక సహకారం పెనుకటికంటె ఈ యేడాది వృద్ధి కాగల అవకాశాలు ఉన్నాయి.

కెన్యా, ఉగాండా, టాంజానియా దేశాలమధ్య రైలు మార్గాల విస్తరణకు నెలకొల్పిన మార్పు ఆఫ్రికా రైల్వేల అభివృద్ధి సంస్థకు భారత ప్రభుత్వం ఇటీవలే కోటి రూపాయలు మంజూరు చేసింది.

వచ్చే సంవత్సరంలోగా ట్యునీసియాలో డీజిల్ బాటర్ వర్క్ షాప్‌ల్ని రీనెలకొల్పడానికి ఇటీవల ఒకఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఈ సంవత్సరం పూర్వార్థంలో విదేశాలు మన దేశం నుండి వెయ్యిమంది సాంకేతికనిపుణులను నిలిపించుకున్నాయి.

పాంతేశ, ఆర్థిక సహకార కార్యక్రమాల క్రింద విదేశాలకు వెళ్ళే సాంకేతిక నిపుణులను ఇంటర్వ్యూ చేయడానికి ఆర్థిక, విదేశాంగ, వాణిజ్యశాఖల ప్రతినిధులతో ముగ్గురు సభ్యుల కమిటీ నియమించడం జరిగింది. వర్ధమాన దేశాలకు ప్రతినిధి వర్గాలను పంపడానికాగా ఈ యేడాది బడ్జెట్‌లో 70 లక్షలు కేటాయించారు.

వచ్చే పదేళ్ళకాలంలో అవసరం కాగల నిపుణులకి శిక్షణ

ప్లానింగ్ కమిషన్ స్థాయిలో పరిశీలన

న్యూఢిల్లీ, జూలై 5 (యు.ఎన్.ఐ)

పాలుగవ ఐదవ పంచవర్ష ప్రణాళికలలో నిపుణులు అవసరాలకు గాను భారీయెత్తున శిక్షణ కార్యక్రమాలు అమలు జరుగుతాయి.

మేనేజ్‌మెంట్ నిపుణులు ఎందరికిశిక్షణ ఇవ్వవలసి ఉంటుందనే విషయాన్ని గురించి, వివరంగా అవసరమైన శిక్షణ ఏర్పాటును గురించి ప్లానింగు కమిషన్ పరిశీలనలు జరుపుతుంది.

ఇరాక్‌లో ఇద్దరు సంత్రులగృహనిర్బంధం

అంతరంగికంగా సంక్షోభం చెలరేగే సూచనలు

కీరుట్, జూలై 5 (ఎ.యఫ్.పి)

ఇరాక్‌లో అంతరంగికంగా సంక్షోభ పరిస్థితి వర్ధిల్లే సూచనలు కనుపిస్తున్నవని బాగ్దాద్‌నుండి ఇక్కడకు వచ్చిన ప్రయాణికులు నిన్న చెప్పారు.

ఇరాక్ సమాచారశాఖ మంత్రి జనరల్ అబ్దుల్ కరీమ్ ఫార్హాన్ పైలోట్ వెళ్ళిన విమానాన్ని ప్రయాణికులు పేల్చివేశారు. జనరల్ ఫార్హాన్ విశ్రాంతికొరకు వెళ్ళినట్లు అధికారికంగా ప్రకటించడం జరిగింది.

దేశీయాంగమంత్రి షాబి అబ్దుల్ హమీద్ వైమానికదళం ప్రధానాధికారి జనరల్ ఆరిఫ్ అబ్దుల్ రజాక్ వీరిద్దరూ గృహనిర్బంధంలో ఉన్న విషయాన్నికూడా ప్రయాణికులు పేర్కొన్నారు.

ఇరాక్‌లో ఇటీవలి పరిణామాల పట్ల లెబనాన్‌లోని "అల్ హయాత్" పత్రికనిన్న వ్యాఖ్యానిస్తూ, ఇరాక్‌లో వామపక్ష అనుకూలవర్గం అధికారాన్ని హస్తగతం చేసుకోకుండా నివారించడానికి ప్రెసిడెంట్ అబ్దుల్ సలామ్ ఆరిఫ్ కొందరు మంత్రులను బర్తరఫ్ చేసిఉండవచ్చునని వ్రాసింది.

నేపాల్ రాజు పాకిస్తాన్ పర్యటన వార్తల ఖండన

కాఠ్మాండూ, జూలై 5 (పిటిఐ)

నేపాల్ రాజు మహేంద్ర ఈ నెల 7వ తేదీన పాకిస్తాన్ సందర్శిస్తారనే విషయం తనకు తెలియదని నేపాల్ మంత్రి మండలి అధ్యక్షుడు శ్రీ సూర్య బహదూర్ థాపా నేడు ఇక్కడ పత్రికా విలేఖరులతో అన్నారు.

నేపాల్ రాజు మహేంద్ర జూలై 7వ తేదీనుండి పాకిస్తాన్‌లో పర్యటిస్తారని పాక్ అధికార వర్గాలు చెప్పినట్టు రావల్పిండి ఒక వార్త వెలువడినది.

టెన్నిస్‌బంతి అంత వడగళ్ళు

రోమ్ జూలై 5 (రాయిటర్)

ఇటలీ ఉత్తర భాగంలో నిన్న సంభవించిన తీవ్రమైన గాలివానలో ఒకరు మరణించారు. మరి 10 మంది గాయపడ్డారు. టెన్నిస్ బంతి అంత వడగళ్ళు పడ్డాయి పాలుగు అంగుళాల వ్యాసం కలిగిన వడగళ్ళు కూడా కొన్ని చోట్ల పడ్డాయి. గాలివాన వలితంగా అనేక వృక్షాలుకూలిపోయాయి మోటారుకార్లు తలక్రిందులై పాయి ఇళ్ళ కప్పులు ధ్వంసమైపాయి. రహదారులు టెలిఫోన్ సౌకర్యాలు బాగా దెబ్బతిన్నాయి

ఇందుకు భిన్నంగా ఇటలీ దక్షిణ భాగంలో వడగాల్పులు వీస్తున్నాయి

జకార్తాలోని ఇండియా దౌత్యకార్యాలయానికి ఆక్షేపణ

జకార్తా, జూలై 5 (రాయిటర్)

గతనెల 28వ తేదీన జొంబాయిలోని ఇండోనీషియా దౌత్యకార్యాలయం వద్ద ప్రదర్శనలు జరిగినందుకుగాను ఇండోనీషియా యువజన సంఘాల సమాఖ్య ఇక్కడ భారత దౌత్యకార్యాలయానికి తీవ్ర ఆక్షేపణ తెలియజేసింది.

పరిస్థితులు జరుగుతుంటే భారత ప్రభుత్వం ఉదాసీనవైఖరితో చూస్తూ ఊరుకోవడంవల్ల ప్రెసిడెంట్ సుకార్నోకు అవమానం కలిగినట్లయిందని, భారత ప్రభుత్వం మలేసియాకునతంకూలంగా వ్యవహరించినట్లయిందని ఆక్షేపణ పత్రంలో పేర్కొన్నట్లు "అంటారా" వార్తాసంస్థ ప్రకటించింది.

నగరంలో భాగవత సప్తాహ మహోత్సవం

హైదరాబాద్ జూలై 5

భారతీయ భక్తజన సంఘస్థాపకులు శ్రీ కృష్ణదాస్‌జీ శ్రీమతి రుక్మిణీదేవి, ఆధ్యర్యంలో ఫీల్ ఖానాలోని శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఈ నెల 7వ తేదీ బుధవారం నుండి 13వ తేదీ మంగళవారం వరకు శ్రీ మద్భాగవత సప్తాహం జరుగుతుంది.

ఈ సందర్భంలో ప్రతిరోజు నిర్ణీత ప్రచారం ప్రభాతఫేరి, దానగీత పారాయణం శ్రీకృష్ణపూజ, శ్రీకృష్ణ లీలామృతం ప్రవచనం సంకీర్తనం జరుగుతాయి. 13వ తేదీ మంగళవారంనాడు గురుపూజ, జ్యోతిర్హోమం.

జపాన్ ఆర్థిక సహకారం

టోకియో, జూలై 5 (యు.ఎన్.ఐ)

జపాన్ ఆర్థిక సహకార సంస్థ ఇండియాకు 1965-66 సంవత్సరానికి 10 కోట్ల రూపాయలు కేటాయించింది.

[illegible] వైద్యశాలకు శ్రీ ఎ. ఎం. అబ్దుల్ కాదర్, జీడిమెట్లలో ప్రారంభోత్సవం చేసినప్పటి దృశ్యం.

వర్ధమాన దేశాలకు సహాయంచేయడంలో సమితికి ఆటంకాలు

సమితి కార్యదర్శి ఉథాంట్ వివరణ

ఐక్యరాజ్యసమితి, జూలై 5 (పి.టి.ఐ)

వర్ధమాన దేశాలలో అపరిమితం పెరిగిపోతున్న దారిద్ర్యాన్ని నిర్మూలించడానికి ఐక్యరాజ్య సమితి చేస్తున్న ప్రయత్నాలకు ప్రాచ్య పశ్చిమ దేశాల మధ్య వర్ధిల్లిన రాజకీయ సంఘర్షణలు విఘాతం కలిగిస్తున్నాయని సమితి సెక్రెటరీ జనరల్ ఉథాంట్ అన్నారు.

ప్రపంచ దేశాల అభివృద్ధికై ఉద్దేశించిన దశాబ్ద కార్యక్రమాల అమలును గురించి సమర్పించినవివేదికలో ఉథాంట్ పై విధంగా అన్నారు.

వర్ధమాన దేశాల ప్రజలకు దారిద్ర్యం, అనారోగ్యం, ఉండడానికిగృహవసతిలేకపోవడంతోపాటు రోజు రోజుకు పెరిగిపోతున్న జనాభా కొరవడని సమస్యలుగా తయారైనవని వచ్చే అయిదేళ్ళలో ఈ సమస్యలు మరింత భృహద్రూపించాల్సే ప్రమాదంకలదని ఆయన హెచ్చరించారు.

ప్రపంచంలో వివిధ దేశాల మధ్య రాజకీయ సంబంధాలలో వర్ధిల్లిన క్లిష్ట పరిస్థితిమాత్రమే. ఈ అస్త వ్యస్తాలకు కారణమని ఆయన అన్నారు,

ఈ చిక్కులు సమితి నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రత్యక్షంగా ఆటంకం కలిగించకపోయినా చుట్టూ ఉన్న వాతావరణాన్ని మాత్రం కలుషితం చేస్తున్నాయని పరస్పర విశ్వాసాన్ని, సద్భావాన్ని దెబ్బతీస్తున్నాయనీ, వర్ధమాన దేశాల అభివృద్ధికై సమితి నిర్వహిస్తున్న కార్యక్రమాలే ఈ రాజకీయ సంఘర్షణలను నివారించగల్గుతుంది కాని విచిత్రమేమిటంటే ప్రస్తుతం ఈ రాజకీయ సంఘర్షణలే ఈ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రమాదకరంగా తయారౌతున్నాయని ఉథాంట్ అన్నారు.

వర్ధమాన దేశాలలో శిశు మరణాల సంఖ్య ఎక్కువ అనీ అభివృద్ధి చెందిన దేశాలలో అయిదేళ్ళకు తక్కువ వయస్సుగల శిశువులలో వేయిలో నాలుగున్నర శాతం మాత్రమే శిశు మరణాలు సంభవిస్తున్నాయని లాటిన్ అమెరికాలో శిశు మరణాల సంఖ్య దీనికి పదిరెట్లనీ ఆఫ్రికాలో ఇంకా ఎక్కువ అనీ ఆయన అన్నారు.

అయితే ఈ విషయంలో మనం నిరాశపడవలసినదేమీ లేదనీ, అనేక దేశాలలో ధనికులకూ పేదలకూ మధ్యగల అంతరం చాలా వరకు తగించబడిందనీ ఉథాంట్ అన్నారు.

అభివృద్ధిచెందిన దేశాలు తమజాతీయాదాయంలో కనీసం ఒక శాతమైనా వర్ధమానదేశాల అభివృద్ధికై సహాయం చేయాలని ఆయన అన్నారు.

భారిద్ర్య నిర్మూలనకై సమితి చేస్తున్న ప్రయత్నం ఎంతవరకు సఫలమవుతుందనే విషయంలో సందేహంగానే ఉన్నది అయితే మానవుని భవిష్యత్తు కూడా ఇదేవిధంగా ఉన్నది. ఆత్మస్థైర్యం ఉంటేసుఖసౌఖ్యాలతో తులతూగేమిత్రమైన ప్రపంచాన్ని నిర్మించుకోవడం అట్టే కష్టమేమీకాదని ఉథాంట్ అన్నారు.

జయసూర్య హోమియో కాలేజి సహాయార్థం రాజసులోచన నాట్యం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, జూలై 5

హైదరాబాద్‌లో జాక్టర్ జయసూర్య స్మారక చిహ్నంగా స్థాపించదలచినహోమియోపతికాలేజి సహాయార్థం ఇక్కడ స్థానిక హనుమంత రాయ గ్రంథాలయంలో జయసూర్య స్మారక సంఘం ఇటీవల శ్రీమతి రాజసులోచన, ఆమె పార్టీ నాట్య ప్రదర్శనం ఏర్పాటు చేసింది.

జిల్లా కలెక్టరు శ్రీ అమ్‌జద్ అలీఖాన్ అధ్యక్షత వహించారు సంఘం కార్యదర్శి శ్రీ ఎన్. కృష్ణారావు, డాక్టర్ జయసూర్య జీవిత సంగ్రహాన్ని వివరిస్తూ అయనకు సముచితమైన స్మారకచిహ్నాన్ని నెలకొల్పవలసిన అగత్యాన్ని పేర్కొన్నారు.

డాక్టరు జయసూర్య వైద్య చికిత్స చేయడంలో ప్రతిభాశాలియని, వైద్య సేవను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావడానికి హోమియోపతి వైద్య విధానానికి అనన్యప్రచారం కలిగించారనీ శ్రీ అమ్‌జద్ అలీఖాన్ చెప్పారు.

డాక్టర్ జయసూర్య పేర హోమియోపతి కాలేజినిస్థాపించాలనే సంకల్పం కలిగినందుకు ఆయన సంఘం సభ్యులను అభినందించారు. ఈ సందర్భంలో ఆయన గుడివాడలోని హోమియోపతి కాలేజి ప్రభుత్వ సహాయం పొందుతున్న శ్కారాణాన్ని పేర్కొన్నారు.

డాక్టరు జయసూర్య స్మారకసంఘం ఇంతవరకు గుంటూరు, హైదరాబాద్, విజయవాడలలో మూడు ప్రదర్శనాలు ఏర్పాటు చేసింది. ఈ ప్రదర్శనలద్వారా సమాకూరిన 55 వేల రూపాయలలో విజయవాడలో జరిగిన ప్రదర్శనం వల్ల 20 వేల రూపాయలు లభించినాయి.

సినిమా నటి శ్రీమతి రాజసులోచన ఆమె బృందం కళాశాల సహాయార్థం రాజమండ్రి, భీమవరం పట్టణాలలో మరి రెండు ప్రదర్శనాలు ఇస్తారు.

గుంటూరు, హైదరాబాద్‌లలో కుమారి కమల, ఆమె బృందం నాట్య ప్రదర్శనాలు చేశారు.

శ్రీమతి రాజసులోచన బృందంలో కుమారి తంగం. కుమారి సరోజ, దేవి మచరిత్ర తదితరులు పాల్గొన్నారు.

నేపాల్‌లో భీమా కంపెనీ స్థాపనకు ప్రాథమిక కృషి

కాఠ్మాండూ, జూలై 5 (రాయిటర్)

నేపాల్‌లో తొలిసారిగా భీమాసంస్థనీ స్థాపించడానికి ప్రాథమిక కృషి ప్రారంభమైందని నేపాల్ మంత్రి మండలి అధ్యక్షుడు శ్రీ సూర్యబహదూర్ థాపా నిన్న ఇక్కడ చెప్పారు.

ఆర్థిక మంత్రిత్వశాఖను కూడా నిర్వహిస్తున్న శ్రీ థాపా జాతీయ పంచాయతి మండలిలో బడ్జెటును ప్రవేశపెడుతూ పై విధంగా అన్నారు.

విదేశ భీమా కంపెనీలు సహకార విషయంలో చేసిన ప్రతిపాదనను నేపాల్ ప్రభుత్వం పరిశీలిస్తూందని ఆయన పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

నేపాల్‌లో తొలిసారిగా వాడకం వస్తువులపైన అమ్మకం పన్నును, బడ్జెటులో ప్రవేశపెట్టారు.

విజయవాడలో భారీ వర్షాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, జూలై 5

నిన్న సాయంత్రం ఇక్కడ కుండపోతగా వర్షం కురిసినది. పల్లపు ప్రాంతంలోగల గుడిసెలు నీటిలో మునిగిపోయినవి. కాళేశ్వరరావు మార్కెటు పమీపంలోని వంతెనవద్ద మోకాళ్ళ లోతు వర్షపు నీరు ప్రవహించినది. మొన్న పగలంతా వర్షం కురిసినది. రాత్రి వేళ ఆకాశం మేఘావృతంగా ఉన్నది. వర్షాలవల్ల మొన్న ఇక్కడ పాఠశాలలు తదితర విద్యాసంస్థలు మూసివేశారు.

టూరిస్టు కేంద్రాల అభివృద్ధికి బృహత్ ప్రణాళిక

కేంద్రమంత్రి శ్రీ రాజ్‌బహాదుర్ వెల్లడి

మద్రాస్, జూలై 4 (యు.ఎన్.ఐ)

కాజీ మహాల్ చుట్టూ వచ్చిన బయలు పెంచాలని కేంద్రం ప్రతిపాదించినది పాలుగవ ప్రణాళికా కాలంలో విహారయాత్రిక కేంద్రాల అభివృద్ధికి కేంద్రం ఒక పథకాన్ని తయారు చేసినదని కేంద్ర రవాణా శాఖామంత్రి శ్రీ రాజ్ బహదూర్ నేడిక్కడ చెప్పారు.

కాజీ మహాల్ ప్రతిబింబం కనుపించేందుకు అనువుగా ఒక సరస్సును ఏర్పాటు చేయడానికి చిన్న బ్యారేజిని నిర్మించాలని ప్రతిపాదించినట్టు కూడా మంత్రి చెప్పారు.

మద్రాస్ సమీపంలోని మహాబలిపురంలో, లేళ్ళ పార్కును నిర్మిస్తారు.

విహార యాత్రికులకు అన్ని సౌకర్యాలు కల్పించిన పక్షంలో పాలుగవ ప్రణాళికా కాలాంతానికి కనీసం 5లక్షల మంది యాత్రికులను ఆకర్షించగలమని ఆయన అన్నారు

నాలుగవ ప్రణాళికా కాలంలో యాత్రా స్థలాల అభివృద్ధికై 25కోట్ల రూపాయలు వెచ్చించాలని ప్రతిపాదించారు. అందులో హోటల్ కార్పొరేషన్, టూరిస్టు కార్పొరేషన్ ఏర్పాటుకు పెట్టబడిగా 5 కోట్లు కేటాయించారు సుమహబలిపురం, మాన్యాకే (మైసూర్) కోవలం (కేరళ) కంజారావో అజంతా వంటి స్థలాల అభివృద్ధికి ఆరుకోట్లు కేటాయించారు.

కిరసనాయిల్ ధర హెచ్చింపు

హైదరాబాద్ సెంట్రల్ కో ఆపరేటివ్ స్టోర్సు ప్రకటన

హైదరాబాద్, జూలై 5 (ఎ.ఎన్.ఎస్)

కిరసనాయిల్ ధరను హెచ్చించినట్టు హైదరాబాద్ సెంట్రల్ కో ఆపరేటివ్ స్టోర్సు ఒక ప్రకటన ద్వారా తెలియపరచింది.

"1వ జూలై నుండి 18 1/2 లిట్టర్లుగల కిరసనాయిల్ డబ్బాధర రు.8-15 పైసల నుండి ఎనిమిది రూపాయల 25 పైసలకు, లిట్టరు 46 పైసల నుండి 47 పైసలకు పెంచినట్టు హైదరాబాద్ సెంట్రల్ కోఆపరేటివ్ స్టోర్స్, ఈస్టోరు సభ్యులకు తెలియపరచింది. "కిరసనాయిల్ కొనుగోలు ధర పెరిగినందువల్ల కిరసనాయిల్ అమ్మకపు ధరను పెంచవలసివచ్చిందని ఈ ప్రకటనలో పేర్కొన్నారు. ఒక్కొక్క సభ్యునకు నెలకు 1 డబ్బా వంతున, రెండు దఫాలుగా కిరసనాయిల్ సరఫరా చేయడానికి ఏర్పాటు చేయబడిందని కూడా ఈ ప్రకటన తెలిపారు.

ప్రపంచంలో ధాన్యం ఉత్పత్తి పెరుగుదల

న్యూఢిల్లీ, జూలై 5 (యు.యన్.ఐ)

ప్రపంచంలో, వైనామినహా 1964-65వ సంవత్సరంలో బియ్యం ఉత్పత్తి స్థాయి శాశ్వాలిక అంచనాలమేరకు 169,000,000 టన్నులు ధాన్యం అధిక ప్రమాణాన్ని సాధించిందని, ఇప్పుడే లండన్‌లో ప్రకటించిన కామన్ వెల్త్ ఆర్థికకమిటీకూటాలు జూన్ నెలబియ్యపు నివేదికవల్ల తెలుస్తూందని బ్రిటిష్ సమాచారశాఖ ప్రకటించింది.

క్రిందటి వ్యవసాయ కరువుణంలో జరిగిన ధాన్యం ఉత్పత్తికంటె, ఈసంఖ్య దాదాపు 80 లక్షలు టన్నులు అధికంగావుంది ధాన్యం ఉత్పత్తి ప్రధానంగా ఇండియాలో అభివృద్ధి చెందిందని మొత్తంఉత్పత్తి 57,000,000 టన్నులని ఈ నివేదిక తెలుపుతూంది. ఇండోనీషియాలో ధాన్యంఉత్పత్తి పెరిగినందువల్ల, 1962-63వ సంవత్సరపు ఉత్పత్తి స్థాయికంటె అధికంగావుండవచ్చు.

నిలోస్, జపాన్ దేశాలలో అనుకూలమైన వాతావరణ పరిస్థితులవల్ల పైరులకు నష్టంకలిగింది.

ధాన్యంపండించే భూములను ఇతర పైరులకువినియోగించడంవల్ల ఫిలిప్పైన్స్‌లో ధాన్యంకొరత అధికమైంది.

కాలిబాటలమీదకు వచ్చేటట్టు పెడ్లు నిర్మించడానికి అనుమతికై వర్తకుల విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 5

నగరంలోని ప్రధాన వీధులలో కాలిబాటల మీదకు వచ్చేట్టుగా దుకాణం దార్లు నిర్మించిన రేకుపెడ్లపై లైసెన్సు పన్ను విధించడంపై మున్సిపల్ అధికారులకు తమ వాదనలు వినిపించి నచ్చచెప్పేముందుగా కాస్తంతసహనశీలతతో వ్యవహరించాలని జంటనగరాలలోని వర్తకులు నేడు నిర్ణయించుకున్నారు

హైదరాబాద్ వాణిజ్య సంఘం హైదరాబాద్ వస్త్రవ్యాపారస్థుల సంఘం, హైదరాబాద్ కిరాణావ్యాపారస్థుల సంఘం, ప్రతినిధులు నేటిసాయంత్రం ఇక్కడ సమావేశమైనారు.

కాలిబాటల మీదకు వచ్చేట్టుగా నిర్మించిన యీ పెడ్లకు తమ వ్యాపారవస్తువులను బాహ్యదేశీయవద్దు అవిధంగా సరకును వెళ్ళాడ తీయడం వల్ల బాటసారులకు ఇబ్బంది కలుగగలదని నగరంలోని వ్యాపారస్థులందరకూ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. దుకాణం దార్లకు మున్సిపల్ అధికారులు జారీ చేసిన నోటీసులపై చర్చలు జరపడానికి అనువైన వాతావరణం సృష్టించవలసినదిగా కూడా విజ్ఞప్తి చేశారు.

ఈ విజ్ఞప్తిని పాటించని పక్షంలో దుకాణం దార్లు మున్సిపల్ అధికారులు గైకొనే చర్యలకు గురికావలసి వస్తుందని స్పష్టం చేశారు

కార్పొరేషన్ కమిషనర్‌తో వాణిజ్య ప్రతినిధి వర్గం, జరిపిన చర్చలనుగూర్చి మాజీ మేయర్ శ్రీ బద్రారసిలాల్ గుప్తా వివరించారు.

కాలి బాటపైకి వచ్చేట్టుగా అనుమతి లేకుండా నిర్మించిన కట్టడాలను తొలగించవలసినదిగా దుకాణం దార్లకు కార్పొరేషన్ గత నెలలో నోటీసులు జారీచేసిన విషయం పాఠకులకు విదితమే

బొంబాయి బెంగుళూరు వంటి ప్రధాన నగరాలలో కాలి బాటపై పాలుగు అడుగులకు వచ్చేట్టుగా పెడ్లు నిర్మించడాన్ని కార్పొరేషన్ అనుమతించుతున్నదని. బాటసార్లకు ఎండబాధలకు అల్పాదవగా కూడా ఇది ఉపయోగ పడగలదని నేటి సమావేశంలో పేర్కొన్నారు

ఈ మేరకు పన్ను లేకుండా పెడ్లు నిర్మించుకోవడానికి కార్పొరేషన్ అనుమతించాలని రోడ్ అందంచెడిపోకుండా పెడ్లనన్నిటిని ఒకే విధంగా నిర్మించుకువచ్చునని కార్పొరేషన్ అధికారులకు నచ్చచెప్పాలని నిర్ణయించారు.

పబ్లిక్ నోటీసు

1956 కంపెనీస్ అక్టు 25వ సెక్షన్ ప్రకారం దిగువపేర్లతో సంస్థల నిర్మాణమునకు లైసెన్సును యివ్వవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి దరఖాస్తులు పెట్టుకొనబడినవి.

1. కాశీహ్మణపల్లి లలితా ఫాడీ అండ్ టైలర్ ఇండస్ట్రీస్ సంఘం, కాశీహ్మణపల్లి, ఎడ్చేల్ తాలూకా, కరీంనగరపాడు పోస్టు, కడపజిల్లా.

2. చేకూరిపట ఫాని ఫాడీ అండ్ టైలర్ ఇండస్ట్రీస్ సంఘం, చేకూరిపట, ఎడ్చేల్ తాలూకా, కడప జిల్లా.

పై సంఘములను పరిమిత మైన బాధ్యతతో "లిమిటెడ్"అనే మాటగాని "ప్రైవేట్ లిమిటెడ్" అనే మాటలు గాని పేరుకు చేర్చకుండా, కంపెనీగా రిజిష్టరు చేయబడుతుంది.

2 కంపెనీల ముఖ్య లక్ష్యాలు దిగువ తెలుపబడినవి

1. పదరు పరిశ్రమలో ఫాడీ మూడె పరిశ్రమలు, ఖండపొడి, పంచదార పరిశ్రమలు, గ్రామీణ పరిశ్రమలు వగైరాల ప్రచారమునకు ప్రాధాన్యమిస్తూ, ఆర్థిక జీవనాన్ని మెరుగుపరచడానికి సమాన అవకాశాలు కలుగజేసే ఉద్దేశ్యంతో ఫాడీ, మూడె, ఖండపొడి, పంచదార, గ్రామీణ పరిశ్రమలు ఫాడీఉత్తుత్తి అభివృద్ధి పరచి ప్రజలు విశేషంగా అట్టి కార్యకలాపాలలో పాల్గొనేందుకు తోడ్పడుటంద్వారా సర్వోదయ సిద్ధాంతాన్ని ప్రచారంచేయుట.

2. ప్రతిపాదనగల కంపెనీకి మెమోరాండం మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ కాపీ, పైవివరాలు ఆడిగినలో చూచుకొనవచ్చును.

3. ఇందు మూలమున తెలియపరచునదేమనగా సవ్యక్తి, ధరం, కంపెనీ లేదా కార్పొరేషనుకు గానీ యీ దరఖాస్తుల విషయంలో అభ్యంతరాలు ఉన్నయెడల, తమ అభ్యంతరాలను యీ నోటీసు ప్రచురణ తేదీ మొదలు ముప్పయిరోజుల లోపల జాబు ద్వారా హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు. ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు. డివ్యూటీ సెక్రటరీ అడ్రెసుకు తెలియపరచవలెను.

పార్టీల పేర్లు:

1. హెచ్. గోవిందరావు
2. ఎం. వి. యోగానందం

(R-3348)

సెంట్రల్ రైల్వే

హైదరాబాద్-న్యూఢిల్లీల మధ్య హాట్‌లైన్ 8-పడకల స్లీపర్ క్లాస్ ప్రవేశం.

హైదరాబాద్-న్యూఢిల్లీ 15 డౌన్ గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ / 97 డౌన్ హైదరాబాద్-పూరీ ఫాస్ట్ పాసెంజరు మరియు 16 అప్ గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ / 320 అప్ కాజీపేట-హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ రైళ్ళనందు ప్రస్తుతం నడుస్తున్న 2-పడకల స్లీపర్ క్లాస్‌కు మారుగా 3-పడకలు కల్గిన పార్టియల్ స్లీపర్ క్లాసుని ప్రవేశ పెట్టుటకు నిర్ణయించడమైనది.

ఈ క్లాసు 18-7-1965 నుండి హైదరాబాద్‌లోనూ, 20-7-1965 నుండి న్యూఢిల్లీలోనూ తగిలించబడును.

ప్రాగాటూల్స్ సిబ్బంది యూనియన్ ఎన్నికలు

హైదరాబాద్, జూలై 5

ప్రాగాటూల్స్ సిబ్బంది యూనియన్ 6వ వార్షిక సమావేశం నిన్న సాయంత్రం ఇక్కడ జరిగింది. ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ జనరల్ కార్యదర్శి శ్రీ ఎన్. సత్యనారాయణరెడ్డిని, యూనియన్‌కు అధ్యక్షుడుగా అరవవర్యాయం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

కార్యవర్గ సభ్యులు: ప్రధాన ఉపాధ్యక్షుడు: శ్రీ ఎం.ఎ. రజాక్. ఉపాధ్యక్షులు: శ్రీ పి. పార్థసారథి, శ్రీ జె. నిత్లాస్. జనరల్ కార్యదర్శి శ్రీ ఎం. రహిముద్దిన్, డివ్యూటీ జనరల్ కార్యదర్శి శ్రీ ఎన్. కృష్ణ, సంయుక్త కార్యదర్శులు, శ్రీ సందగోపాల్, శ్రీ ఎం. జె. విలియమ్స్ కోశాధికారి శ్రీ జె. సి. షోన్‌మల్, సహాయ కోశాధికారి: శ్రీ ముజఫర్ హుసేన్, ఈ దిగువ పేర్కొనిన వారిని ఐదు యూనిట్లకు అర్గనైజింగ్ కార్యదర్శులుగా ఎన్నుకొన్నారు.

మెషిన్ టూల్స్ ఎంప్లాయీస్ శ్రీ వెంటయ్య, ఇంజనీరింగు యూనిట్: అంజద్ అలీ, మెషిన్ టూల్స్ యూనిట్ శ్రీ డబ్ల్యు. జి. శాస్త్రి రావు ఫోర్జ్, ఫౌండ్రీ యూనిట్ శ్రీ వై. విక్టర్, రెసిడ్యుయరి యూనిట్ శ్రీ వి. నింబయ్య.

ఇంకా 30 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

కాన్పూరులో నత్రజని ఎరువుల ఫ్యాక్టరీ

న్యూఢిల్లీ, జూలై 5 (పి.టి.ఐ.)

కాన్పూరులో నత్రజనిఎరువుల కర్మాగారాన్ని నెలకొల్పడానికిగాను "ఇండియన్ కెమికలు ఇండస్ట్రీస్" సంస్థకు కేంద్ర ప్రభుత్వం సూత్ర ప్రాయంగా అమోదం తెలియజేసింది.

హైదరాబాద్ ఆస్‌బెస్టాస్ సిమెంట్ ప్రోడక్ట్సు లిమిటెడ్

వారికి

దిగువవారు కావలెను

I దిగువ యంత్రములకు ఆపరేటర్లు:

1. మిల్లింగ్
2. పాపింగ్
3. ప్లానింగ్
4. హారిజాంటల్ మరియు వర్టికల్ బోరింగ్
5. గేర్ హోబ్బింగ్
6. స్లాటింగ్ మరియు
7. లేత్ యంత్రములు

II
1. టూల్ మరియు కట్టర్ గ్రైండర్లు
2. గ్యాస్‌కటింగ్ అనుభవం కల్గిన అక్సిజెన్లర్లు
3. కమ్మరి పనివారు

పూర్తి వివరములతో వెంటనే దిగువ వారికి దరఖాస్తు చేయండి.

డెవలప్‌మెంట్ మేనేజర్,
హైదరాబాద్ ఆస్‌బెస్టాస్ సిమెంట్ ప్రోడక్ట్సు లిమిటెడ్,
నవజ్‌నగర్, హైదరాబాద్